http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 25 సెప్టెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు

- ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలి
- అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవు
- సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు
- భారతీయ తొలి వ్యోమోగామి రాకేశ్ శర్మ

# ప్రజల వద్దకే పాలన

- అన్ని సమస్యలు మండలస్థాయిలోనే..
- ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలోనే... ప్రణాళికలు
- మండల స్థాయిలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం
- అన్ని సమస్యలు జిల్లా కేంద్రాలకు చేరడంతో సమస్యల పరిష్కారం త్వరగా కావడం లేదు.
- ప్రజల్లో దీనిపై నెగిటివిటీ రాకుండా ఉండేందుకు ప్రభుత్వం మండల స్థాయి సమస్యల పరిష్కారం కోసం అక్కడే ప్రజావాణి పెట్టేలా కార్యకరణ
- జిల్లా కేంద్రాలకు వచ్చి ప్రజావాణిలో సమస్యలు చెప్పుకునే బాధితులు.. అవే సమస్యలను మండల కేంద్రాల్లో అందజేయాలని సూచిస్తున్నారు ఉన్నతాధికారులు



హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లలో గ్రీవెన్స్ డే నిర్వహించేవారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజావాణి పేరుతో అర్జీలు స్వీకరిస్తున్నారు. తొలినాళ్లలో ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భారీ ప్రచారం కల్పించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టరేట్లలో యథావిధిగా ఈ కార్యక్రమం జరుగుతోంది. గ్రీవెన్స్ డే పేరు మారింది కానీ, ప్రజావాణి వల్ల ఉపయోగం ఎంతుందనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అందుకే దీనిపై ఫోకస్ చేసిన ప్రభుత్వం మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధమైంది. కేవలం కలెక్టరేట్‌లకు పరిమితం చేయకుండా మండల స్థాయిలో కూడా అర్జీలు స్వీకరించేలా చర్యలు చేపడుతోంది. అన్ని సమస్యలు జిల్లా కేంద్రాలకు చేరడంతో సమస్యల పరిష్కారం త్వరగా కావడం లేదు. ప్రజల్లో దీనిపై - మిగతా3లో





## ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి

- ప్రపంచవ్యాప్తంగా శాంతి వర్ధిల్లిలాలి
- సంయుక్తంగా కలిసి ఉండడంలోనే మానవత్వం విజయం సాధిస్తుందని, యుద్ధ రంగంలో కాదు
- ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం .. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు కీలకం
- అన్ని విధాలుగా సహకరించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది
- విజయవంతంగా మూడు రోజుల అమెరికా పర్యటన
- ఢిల్లీకి బయలుదేరిన ప్రధాని మోదీ



## నేనే అలాంటి వాడినైతే రూ.3000 కోట్లు నా జేబులో పడేవి

- అవినీతిపరుడైన వ్యక్తి వయో వృద్ధులకు ఉచిత తీర్థయాత్రల పథకాన్ని ప్రవేశపెడతాడా
- ఇంతకుముందు ఢిల్లీలో ఏడెనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు ఉండేవి
- కానీ ఇప్పుడు నిరంతర విద్యుత్ అందిస్తున్నాం
- కేజ్రీవాల్ నిజాయితీపరుడని నమ్మితేనే ఓటు ఓటేయండి




## మరో నాలుగు రోజులు భారీ వర్షాలే

- హెచ్చరించిన వాతావరణశాఖ
- ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం
- దానికి అనుబంధంగా సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం
- గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు

# రేవంత్ రెడ్డికి షాక్

- ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం..
- 18న విచారణకు హాజరు కావాలని రేవంత్ రెడ్డికి ఈడీ కోర్టు ఆదేశం
- నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ
- విచారణకు మత్తయ్య మినహా మిగతా నిందితులు గైర్హాజరు
- విచారణకు గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం





హైదరాబాద్

ఓటుకు నోటు కేసులో విచారణకు హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు కేసుకు సంబంధించి నేడు విచారణ జరిగింది. విచారణకు మత్తయ్య హాజరయ్యారు. రేవంత్ రెడ్డి సహా మిగతా నిందితులు విచారణకు గైర్హాజరయ్యారు. రేవంత్ రెడ్డితో పాటు ఉదయ్ సింహా, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకటవీరయ్య, సెబాస్టియన్ విచారణకు హాజరు కాలేదు. నిందితులు విచారణకు గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం చేసింది. అయితే నేటి విచారణకు మినహాయింపు ఇవ్వాలని నిందితులు కోర్టును అభ్యర్థించారు. వారి అభ్యర్థనను కోర్టు అంగీకరించింది. అక్టోబర్ 16న విచారణకు హాజరు కావాలని రేవంత్ రెడ్డి సహా నిందితులకు కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటుకు నోటు ఈడీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసు విచారణకు హాజరు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు - మిగతా3లో



## ములుగు మున్సిపాలిటి బిల్లును ఆమోదించండి

- గవర్నర్ ను విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క
- రాజ్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ
- జైనూర్ పరిస్థితులను గవర్నర్‌కు నివేదించిన మంత్రి
- ఆదిలాబాద్ లో పర్యటించాలని వినతి
- సానుకూలంగా స్పందించిన గవర్నర్
- ములుగును మున్సిపాలిటి గా మార్చేందుకు ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు
- ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న సర్కార్

హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటిగా మారుస్తూ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లును ఆమోదించాలని వినతి పత్రం సమర్పించారు. మంగళవారం నాడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలసి రాజ్ భవన్ లో గవర్నర్ - మిగతా3లో

# పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు



- హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్ రెడ్డి గుండెల్లో మొదలైన దడ
- పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్
- ఎన్నికల్లో కొట్లాడుతాం.. మంచి పనులు చేస్తున్నామని చెప్పి ప్రజల్లోకి రా
- ఎక్కువ కాలం డ్రామాలతో అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రాజకీయం నడవదు
- ఎక్కువ కాలం ఈ దిక్కుమాలిన కార్యక్రమాలు నడవవు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్ రెడ్డి గుండెల్లో దడ మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అయితదని సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిండు. ఇంటింటికి తిరిగి 10 మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నావ్ కదా.. వారి బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది. వారిని నువ్వు కాదన్నవడితివి.. మేం కాదన్నవడితిమి. రేపు ప్రజలు కూడా ఛీకొడుతారు. బుద్ధి చెప్తారు. ఇంటింటికి తిరిగి చేర్చుకుని ఇప్పుడు కాదన్నవడితివి.. ఎందుకు భయమేస్తుంది రేవంత్ రెడ్డి. ఎందుకంటే.. మొన్న హైకోర్టు తీర్పుతో రేవంత్ గుండెల్లో దడ మొదలైంది. ఉప ఎన్నికలు - మిగతా3లో



## సిద్ధిరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ

- గవర్నర్ నిర్ణయాన్ని సమర్థించిన న్యాయస్థానం
- ముడా కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు హైకోర్టు షాక్
- సెప్టెంబర్ 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత రిజర్వ్
- గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చు
- జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడి
- గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలి

# అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు

**బెంగుళూరు :** ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవన్నారు. సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు వస్తున్నాయని, ఒకవేళ స్పేస్ ప్రోగ్రాముల్లో దేశాలు పోటీపడితే, ఇలాంటి సమస్యలు అంతరిక్షంలో కూడా వస్తాయన్నారు. ప్రస్తుతం తమిళనాడు లోని కూనూరులో ఆయన నివాసం ఉంటున్నారు. ఇటీవల ఓ మీడియా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. హీలియంతో పాటు అరుదైన కొన్ని ఖనిజాలు భూమి మీద అంతరిస్తున్నాయని, వాటి కోసం అంతరిక్షంలోని ఆస్టరాయిడ్స్‌పై భవిష్యత్తులో మైనింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు శర్మ అంచనా వేశారు. జాతీయ జెండాలను ధరించి అంతరిక్షానికి వెళ్తే, అప్పుడు సమస్యలు అక్కడ కూడా వస్తాయన్నారు. అందుకే స్పేస్ పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలన్నారు. ఒకవేళ ప్రపంచ దేశాలన్నీ కలిసి అంతరిక్ష పరిశోధనలు చేపడితే, అక్కడ ఉన్న వనరుల్ని భూమికి తీసుకువస్తే, అప్పుడు భూమిపై సమస్యలు తొలిగిపోతాయన్నారు. లేదంటే భూమి మీద ఉన్న పరిస్థితులే అక్కడ కూడా తయారవుతాయన్నారు. శాటిలైట్ టెక్నాలజీలో ఇండియా మంచి స్థితిలో ఉన్నదని, అంతరిక్షంలో ఎక్కువ కాలం మనుషులు జీవించవచ్చు అన్న సమాచారం రష్యా వద్ద ఉన్నదని, అమెరికా వద్ద అత్యాధునిక టెక్నాలజీ ఉన్నదని రాకేశ్ శర్మ తెలిపారు. భారతీయుడిగానో, రష్యన్‌గానో, చైనీస్, అమెరికా పౌరుడిగానో స్పేస్‌లోకి వెళ్లవద్దు అని, భూమి నుంచి వెళ్లిన మనుషులుగా అంతరిక్షానికి వెళ్లాలని, అలాంటి మార్పు రావాలని, ఎందుకంటే భూమి నుంచి వేల కిలోమీటర్ల దూరం వెళ్లి అక్కడ నేను భారతీయుడిని, రష్యన్‌ను, చైనా, అమెరికా దేశస్థుడని చెప్పుకోలేమన్నారు.రాకేశ్ శర్మకు హీరో ఆఫ్ ద సోవియేట్ యూనియన్ అవార్డు దక్కింది. రష్యాకు చెందిన మిగ్-21, మిగ్-23, మిగ్-27 యుద్ధ విమానాలను నడిపినట్లు చెప్పారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో 21 సార్లు మిగ్-21 యుద్ధ విమానాన్ని నడిపినట్లు వెల్లడించారు. మిగ్-21 విమానం నుంచి సురక్షితంగా బయటపడ్డానని, ఎందుకంటే దాంట్లే అన్నీ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నట్లు చెప్పారు.అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా రాకేశ్ శర్మ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రష్యాకు చెందిన సోయేజ్ టీ11 వ్యోమనౌక ద్వారా ఆయన సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్‌కు వెళ్లారు. 1982 ఏప్రిల్‌లో ఆయన ఆ ట్రిప్ చేశారు. 8 రోజులు అంతరిక్షంలో ఉన్న రాకేశ్ శర్మ.. ఆ స్పేస్ నుంచి భారత్‌ను ఫోటో తీశాడు. భారరహిత స్థితిలో శరీరంపై ఎటువంటి ప్రభావం పడుతుందన్న కోణంలో యోగా ఎక్స్‌సైజుల ద్వారా స్టడీ కూడా చేశాడు.భారత వైమానిక దళానికి చెందిన రాకేశ్ శర్మతో పాటు మరో పైలెట్ రావిష్ మల్హోత్రా కూడా రష్యాలో శిక్షణకు ఎంపికయ్యారు. కానీ రాకేశ్ శర్మ మాత్రమే నింగిలోకి వెళ్లారు. అనేక అంశాలపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.శిక్షణ కోసం రష్యా వెళ్లిన సమయంలో.. ఆ దేశ భాష అర్థం కాలేదన్నారు. కానీ శిక్షణ కొనసాగుతున్నా కొద్దీ.. రష్యన్ భాషపై పట్టు వచ్చిందన్నారు. ఇక రష్యాలో ఉన్న అతిశీతల వాతావరణాన్ని తట్టుకోవడం కూడా కష్టమైందేనన్నారు. వింటర్ సీజన్‌లో మైనస్ 30 ఉష్ణోగ్రతలో గడపాల్సి వచ్చినట్లు చెప్పారు. సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్ 1971లో తొలిసారి లాంచ్ చేశారు. 1991 వరకు ఆ స్పేస్ స్టేషన్ ఉన్నది. 1982లో రాకేశ్ శర్మ ఆ స్టేషన్‌లో భూమి చుట్టూ రౌండేశారు.అంతరిక్షంలోకి వెళ్లి.. కిందకు చూస్తూ.. భూమి మీద హద్దులు ఏమీ కనిపించవని రాకేశ్ శర్మ తన ఇంటర్వ్యూలో ఓ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



# సిద్ధిరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ

**బెంగళూరు :** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కాం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు రిలీఫ్ ఇవ్వలేదు. సీఎం సిద్ధరామయ్యపై విచారణకు హైకోర్టు ఆమోదం తెలిపింది. పిటిషన్‌లో పేర్కొన్న వాస్తవాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని విచారణ సందర్భంగా హైకోర్టు పేర్కొంది. సెప్టెంబర్ 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసులో తనపై దర్యాప్తునకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య ఈ పిటిషన్‌లో సవాలు చేశారు.

**గవర్నర్ విచారణ**

మంగళవారం మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసుపై తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చని హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. అంతకుముందు సిద్ధరామయ్య తరపున సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సహా పలువురు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. దీంతో పాటు ఫిర్యాదుదారుల తరఫు న్యాయవాదులు స్నేహమయి కృష్ణ, టీజే అబ్రహం కూడా తమ వాదనలు వినిపించారు.



**అప్పుడు ఉపశమనం**

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు మైసూరులోని ఒక ప్రధాన ప్రాంతంలో ముడా అక్రమంగా 14 ప్లాట్లను కేటాయించిందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ క్రమంలో కర్ణాటక హైకోర్టు ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. దీంతో పాటు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను వాయిదా వేయాలని, గవర్నర్ ఇచ్చిన ఆమోదానికి అనుగుణంగా తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి కె. సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి "చర్చల" తర్వాత అనుమతి లభించిందని ఆగస్టు 31న కర్ణాటక గవర్నర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది.

**నిరసన**

కానీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో కర్ణాటక ప్రభుత్వ మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 'రాజ్‌భవన్ చలో' నిరసన చేపట్టారు. గవర్నర్ వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ, అనేక ఇతర కేసులు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అయితే వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇదిలా ఉండగా, ఆరోపించిన ముడా కుంభకోణంపై పత్రాలతో పాటు వివరణాత్మక నివేదికను అందించాలని గవర్నర్ గెహ్లాట్ గత వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలినీ రజనీష్‌ను కోరారు.

**వాయిదా**

ఈ నేపథ్యంలో కర్ణాటకలో భూ కేటాయింపుల కుంభకోణంలో సీఎం సిద్ధరామయ్యకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర్వులను సీఎం సిద్దరామయ్య హైకోర్టులో సవాల్ చేశారు. విచారణను హైకోర్టు ఆగస్టు 31కి వాయిదా వేసింది. ఆగస్టు 19 మధ్యంతర ఉత్తర్వులను కూడా కోర్టు పొడిగించింది. ఇందులో సీఎం సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యాదుల విచారణను తదుపరి విచారణ వరకు వాయిదా వేయాలని ప్రత్యేక కోర్టును హైకోర్టు కోరింది.

# ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి

**న్యూఢిల్లీ:** తన మూడు రోజుల అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని ప్రధాని నరేంద్ర మోదీ(మంగళవారం న్యూయార్క్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు. మూడు రోజుల పర్యటన సందర్భంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో క్వాడ్ లీడర్స్ సమ్మిట్, సమ్మిట్ ఆన్ ది ఫ్యూచర్ లో మోదీ పాల్గొన్నారు. దీంతో పాటు ఆయన తన పర్యటనలో కొన్ని ముఖ్యమైన ద్వైపాక్షిక సమావేశాలకు కూడా హాజరయ్యారు. ఆ క్రమంలో వియత్నాం అధ్యక్షుడు తో లామ్‌తో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ, ఇరు దేశాల మధ్య సంబంధాలను పెంపొందించుకోవడంతోపాటు కనెక్టివిటీ, వాణిజ్యం, సంస్కృతి వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చించారు.

**అండగా ఉంటాం**

ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూయార్క్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు నెల రోజుల వ్యవధిలో ఇరు నేతల మధ్య ఇది రెండో సమావేశం కావడం విశేషం. ప్రధాని మోదీ ఆగస్టు 23న ఉక్రెయిన్‌ను సందర్శించారు. ఉక్రెయిన్ వివాదంలో శాంతిని పునరుద్ధరించడానికి అన్ని విధాలుగా భారతదేశం అండగా ఉంటుందని అప్పుడు మోదీ ప్రకటించారు. తాజాగా శాంతిని త్వరగా పునరుద్ధరించడానికి అవసరమైన పరిష్కారాలు అవసరమని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో అన్ని విధాలుగా సహకరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందన్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య గత రెండేళ్లుకుపైగా యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి వర్ధిల్లిలాలని ఆయన ఆశించారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో జరిగిన సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సంయుక్తంగా కలిసి ఉండడంలోనే మానవత్వం విజయం సాధిస్తుందని, యుద్ధ రంగంలో కాదు అని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం .. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు కీలకమని, ఆధునీకరణకు సంస్కరణే ముఖ్యమైందన్నారు. ప్రస్తుతం ఉక్రెయిన్, ఇజ్రాయిల్‌లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.




ఫ్యూచర్ సమ్మిట్

ప్రధాని మోదీ మూడు రోజుల అమెరికా పర్యటన నేపథ్యంలో శనివారం విల్మింగ్టన్‌లో జరిగిన క్వాడ్ లీడర్స్ సమ్మిట్‌లో ఆయన పాల్గొన్నారు. ఆదివారం లాంగ్ ఐలాండ్‌లో జరిగిన మెగా కమ్యూనిటీ కార్యక్రమంలో వేలాది మంది భారతీయ అమెరికన్ కమ్యూనిటీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ఫ్యూచర్ సమ్మిట్‌లో ప్రసంగించారు. మూడు రోజులూ ప్రపంచ నేతలతో ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు. ప్రధాని మోదీ ఇటీవల పర్యటన ఇరు దేశాల మధ్య స్నేహం, లోతైన బంధాన్ని ప్రతిబింబిస్తుందని ఇండియా స్ట్రాటజిక్ అండ్ పార్టనర్‌షిప్ ఫోరమ్ ఒక ప్రకటనలో తెలిపింది.

**బైడెన్ చివరి భేటీ**

మెగా 'మోదీ అండ్ యూఎస్' కమ్యూనిటీ ఈవెంట్ సందర్భంగా నసావు వెటరన్స్ కొలీజియంలో 13,000 మంది భారతీయ అమెరికన్లను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. నిర్వాహకుల ప్రకారం వారిలో ఎక్కువ మంది న్యూయార్క్, న్యూజెర్సీ ప్రాంతానికి చెందినవారు కాగా, భారతీయ అమెరికన్లు 40 రాష్ట్రాల నుంచి రావడం విశేషం. భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసినందుకు యుఎస్ఐఎస్‌పీఎఫ్ అధ్యక్షుడు జో బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నవంబరు 5న అమెరికాలో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఏ అభ్యర్థి గెలుపొందినా, న్యూఢిల్లీతో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకుంటామని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రధాని మోడీతో బైడెన్‌కు ఇది చివరి సమావేశం. 2025 జనవరిలో వైట్‌హౌస్‌కు ఎవరు వచ్చినా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## నేనే అలాంటి వాడినైతే
## రూ.3000 కోట్లు నా జేబులో పడేవి

**ఛండీగఢ్:** తననుదొంగగా చూపించేందుకే బీజేపీ అరెస్టు చేయించిందని, తానే దొంగనైతే రూ.3,000 కోట్లు జేబులో వేసుకునేవాడినని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారంనాడు జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, అవినీతిపరుడైన వ్యక్తి వయో వృద్ధులకు ఉచిత తీర్థయాత్రల పథకాన్ని ప్రవేశపెడతాడా అని ప్రశ్నించారు. "నా తప్పేమిటి? ఢిల్లీకి పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పేదల కోసం మంచి ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయడమే తప్పా?. ఇంతకుముందు ఢిల్లీలో ఏడెనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు ఉండేవి. కానీ ఇప్పుడు నిరంతర విద్యుత్ అందిస్తున్నాం. ఢిల్లీ, పంజాబ్‌లో ఉచితంగా విద్యుత్ ఇవ్వడమే నా తప్పా?. నేనే దొంగనైతే రూ.3,000 కోట్లు నా జేబులో వేసుకుని ఉండేవాడిని. పేద ప్రజల కోసం మంచి స్కూళ్లు ఏర్పాటు చేశా. ఇదెంతో ఖర్చుతో కూడుకున్న పని. నేనే అవినీతిపరుడినైతే నా జేబులు నింపుకుని ఉండేవాడిని" అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీపరుడుగా తనకు ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు బీజేపీ తనను జైలుకు పంపిందని ఆరోపించారు. జైలులో ఉంచడం ద్వారా తనను మానసికంగా, శారీరకంగా బలహీనుడిని చేయాలని వారు అనుకున్నారని, మందులు ఆపేశారని, పదేళ్లుగా తీసుకుంటున్న ఇన్సులిన్ నిలిపేశారని అన్నారు. తన కఠోర దీక్షను భగ్నం చేయాలనుకున్నారని, అయితే తాను హర్యానా నుంచి వచ్చాననే విషయం వారికి తెలిసి ఉండకపోవచ్చని బీజేపీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

**నమ్మితేనే ఓటేయండి**

కేజ్రీవాల్ నిజాయితీపరుడని నమ్మితేనే ఓటు వేయాలని ప్రజలను ఆయన కోరారు. తనను గెలిపించి నిజాయితీపరుడనే సర్టిఫికెట్ ఇస్తేనే ముఖ్యమంత్రి పీఠంపై తాను కూర్చుంటానని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 5న జరుగనుండగా, అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

## డిప్యూటీ సీఎంగా ఉదయనిధి
## హింట్స్ ఇచ్చిన సీఎం ఎంకే స్టాలిన్!

తమిళనాడు స్పోర్ట్స్ మినిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌కు ప్రమోషన్ లభించబోతున్నది. త్వరలోనే డెప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని సీఎం ఎంకే స్టాలిన్ మంగళవారం హింట్స్ ఇచ్చారు. దీంతో పాటు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవిపై విలేకరుల అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. నిరాశ పడాల్సిన అవసరం లేదని.. మార్పు ఉంటుందన్నారు. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శితో చర్చించినట్లు తెలిపారు. ఉన్నతాధి కారులతోనూ చర్చలు జరుపుతారన్నారు. అమెరికా పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందిస్తూ.. పరిశ్రమల మంత్రి టీఆర్‌బీ రాజా ప్రకటన విడుదల చేశారని గుర్తు చేశారు. అదొక శ్వేతపత్రమేనన్నారు. స్టాలిన్ అమెరికా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 18 కంపెనీలతో రూ.7,616 కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన స్టాలిన్ రెండుసార్లు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై స్పందించారు. ప్రభుత్వంలో ఉదయనిధి స్టాలిన్‌కు పెద్దపీట వేస్తారని పార్టీలో జోరుగా చర్చ సాగుతున్నది. ఇటీవల ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే విషయంలో స్టాలిన్ నిర్ణయం తీసుకుంటారని ఇటీవల మంత్రి అన్బరసన్ తెలిపారు. తాజాగా సీఎం స్టాలిన్ వ్యాఖ్యలతో ఉదయనిధికి డిప్యూటి సీఎం పదవి కట్టబెట్టడం ఖాయమని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉదయనిధి యువజన సంక్షేమం, క్రీడల మంత్రిగా కొనసాగుతున్నారు. డీఎంకేలో యూత్ విభాగానికి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయితే, డెప్యూటీ సీఎం పదవిపై ఉధయనిధి గతవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లుగా వచ్చిన వార్తలను కొట్టిపడేశాడు. పూర్తిగా సీఎం నిర్ణయమని తెలిపారు.



## శ్రద్ధ వాకర్ తరహాలోనే మహా లక్ష్మి హత్య

**బెంగళూరు :** ఢిల్లీలో శ్రద్ధా వాకర్ తరహాలో బెంగళూరులో మహాలక్ష్మి అనే మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.. బెంగళూరు నగరంలోని వయాలికావల్‌లో నివసిస్తున్న 29ఏళ్ల మహిళను దారుణంగా హత్య చేసి 30కి పైగా ముక్కలు చేసి ఫ్రీజర్‌లో దాచారు.. ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శరీరం ముక్కలుగా నరికి రిఫ్రిజిరేటర్‌లో ఉంచారని.. కుళ్లిపోయిన స్థితిలో శరీర భాగాలు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను హత్యచేసి.. 30 ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆమెను హత్యచేసిన వ్యక్తి ఎవరో గుర్తించారు. అతడ్ని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. బెంగళూరు నగర కమిషనర్ దయానంద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన నిందితుడ్ని గుర్తించామని చెప్పారు. అతడిది వేరే రాష్ట్రమని అన్న ఆయన.. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తు?నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉండగా ఇంతకంటే వివరాలను వెల్లడించలేమని ఆయన అన్నారు.హతురాలు మహాలక్ష్మి.. మల్లేశ్వరంలోని ఓ మాల్‌లో పనిచేస్తూ.. భర్తకు దూరంగా ఉంటోంది. అయితే, ఒక వ్యక్తి రోజూ వచ్చి ఆమెను తీసుకెళ్లి.. మళ్లీ దింపుతాడని స్థానికులు ద్వారా పోలీసులకు తెలిసింది. దీంతో అతడే ఈ హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గుర్తించడానికి 4-5 రోజుల ముందు హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫ్రిజ్‌లో మహాలక్ష్మి ఛిద్రమైన అవశేషాలు చూసి కుటుంబసభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు.అయితే, నిందితుడితో పాటు బాధితురాలిది వేరే రాష్ట్రమని, కర్ణాటకలో ఉంటున్నారని పోలీస్ కమిషనర్ చెప్పారు. కాగా, ఈ కేసుపై కర్ణాటక హోమ్ మంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. పోలీసులు ప్రధాన నిందితుడ్ని గుర్తించారని, అతడి సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ అని అన్నారు. అలాగే, పూర్తి వివరాలను దర్యాప్తు తర్వాత వెల్లడిస్తామని ఆయన చెప్పారు. అలాగే, నగరంలో మహిళ భద్రత గురించి తీసుకుంటున్న చర్యల గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఈ విషయంలో మేము చర్యలు తీసుకుంటున్నామని, దీనిపై మేము అప్రమత్తంగా ఉన్నామని మంత్రి పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు మరింత వేగవంతంగా జరుగుతోంది.అయితే.. మహాలక్ష్మి హత్య కేసులో ప్రధాన నిందితుడిని గుర్తించినట్లు బెంగళూరు పోలీసు కమిషనర్ బి దయానంద సోమవార తెలిపారు. ఈ కేసులో అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని, ప్రధాన నిందితుడిని గుర్తించామని, అతడిని అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన కమిషనర్ దయానంద పలు కీలక విషయాలను వెల్లడించారు. నిందితుడు బయటి రాష్ట్రంలో ఉన్నాడని.. తాము చెప్పే విషయాలు నిందితులకు సహాయపడే అవకాశం ఉన్నందున ప్రస్తుతానికి మరింత సమాచారం ఇవ్వలేమని తెలిపారు.అంతకుముందు రోజు కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. మహిళ మృతికి సంబంధించి పోలీసులు చాలా సమాచారాన్ని సేకరించారన్నారు. హత్య వెనుక పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తి ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారని, అయితే అతని పాత్రను నిర్ధారించడానికి మరిన్ని ఆధారాలు అవసరమని మంత్రి అన్నారు.మహాలక్ష్మి అనే మహిళ గత ఐదు నెలలుగా బెంగుళూరులోని వయాలికావల్‌లోని వినాయక నగర్‌లో ఒంటరిగా నివాసముంటోంది.. తన భర్త హుకుమ్ సింగ్ నేలమంగళలో నివసిస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఒంటరిగా నివసిస్తోంది.. సెప్టెంబరు 21న ఆమె నివసిస్తున్న ఇంటి ఫ్రిజ్‌లో ఆమె శరీర భాగాలను కుళ్లిపోయిన స్థితిలో గుర్తించారు. దుర్వాసన రాకుండా రసాయనాలు చల్లి ఇంటికి తాళం వేసి పరారైనట్లు తెలిపారు. అయితే బాధితురాలి ఫోన్ సెప్టెంబర్ 2న అయిందని, అదే రోజు హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.

## నాలుగు రోజుల్లో 14 లక్షల లడ్డూల విక్రయం..
### కల్తీ అంశం అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూపలేదన్న అధికారులు

మహాప్రసాదంగా భావించే తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు వినియోగం అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఆరోపణల నేపథ్యంలో ప్రజలు ఎంతో ఇష్టంగా తినే తిరుమల లడ్డూ చుట్టూ వివాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ వివాదం లడ్డూ విక్రయాలపై ఎలాంటి ప్రభావం చూపలేదని టీటీడీ అధికారులు తాజాగా స్పష్టం చేశారు. గడిచిన నాలుగు రోజుల్లో మొత్తం 14 లక్షల లడ్డూలు విక్రయించినట్లు వెల్లడించారు. ఈ నెల 19న మొత్తం 3.59 లక్షల లడ్డూలు అమ్ముడయ్యాయి. సెప్టెంబర్ 20వ తేదీన 3.17 లక్షలు, సెప్టెంబర్ 21న 3.67 లక్షలు, సెప్టెంబర్ 22న 3.60 లక్షల లడ్డూలు అమ్ముడైనట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సగటున రోజుకు 3.50 లక్షల లడ్డూలు విక్రయించామని పేర్కొన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయనే వార్తలు ఇటీవల పెద్ద దుమారం రేపాయి. ఈ క్రమంలో జరిగిన మహా పాపానికి పరిహారంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హెూమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ.. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేశామని తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లోనూ ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతి హెూమం, ప్రోక్షణతో తొలగుతాయని అన్నారు. చివరగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగిపోతాయని చెప్పారు.



# పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

వస్తాయి.. ప్రజలు బుద్ధి చెప్తారని రేవంత్ భయపడుతున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. దమ్ముంటే ఈయనను పార్టీలో చేర్చుకున్నామని చెప్పు.. కచ్చితంగా అనర్హత వేటు వేస్తామని చెప్పు. ఎన్నికల్లో కొట్లాడుతాం.. మంచి పనులు చేస్తున్నామని చెప్పి ప్రజల్లోకి రా. అలా రా ధైర్యంగా ప్రజలలోకి. హైదరాబాద్‌లో చేసిందేమీ లేదు.. గబ్బు రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు. ఏదో ఒకటి చేసి ఎన్నికలు రాకుండా దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారు. దీన్ని గల్లీలో స్థానిక నేతలు.. ఢిల్లీలో నీ పార్టీ గమనిస్తుంది. ఎక్కువ కాలం డ్రామాలతో అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రాజకీయం నడవదు. ఎక్కువ కాలం ఈ దిక్కుమాలిన కార్యక్రమాలు నడవవు అని కేటీఆర్ పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన పేదవాళ్ళ మీద పగబట్టి రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన పేదవాళ్ళ మీద పగబట్టి ఇవాళ రేవంత్ రెడ్డి వాళ్ళ వెంట పడుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం సోదరుడు తిరుపతి రెడ్డికి ఒక న్యాయం.. గరీబోళ్లకు ఒక



న్యాయమా..? అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకుండా క్లీన్ స్వీప్ చేశాం. ఏకపక్షంగా ఓటేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించారు. అందుకే హైదరాబాద్‌లో ఉంటున్న పేద ప్రజలపై సీఎం పగబట్టిండు. హైదరాబాద్‌లో ఉండే గరీబోళ్లు.. ఆటో డ్రైవర్లు, బస్తీల్లో ఉండే పేదోళ్ల వెంట పడ్డాడు. సీఎంకు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే తన అన్నతో పాటు పేదోళ్లను కూడా సమానంగా చూడాలి. వాళ్ల అన్నకు ఒక న్యాయం ఉంటది.. గల్లీల ఉండే గరీబోళ్లకు ఒక న్యాయం ఉంటదా..? దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో తిరుపతి రెడ్డి ఇల్లు ఉంటది. తిరుపతి రెడ్డికి నోటీసులు ఇచ్చి.. కోర్టుకు పోయి కాగితం తెచ్చుకో నిన్ను ముట్ట అని చెప్తాడు. అదే గరీబోడి ఇంటికి తెల్లవారుజామున 3 గంటలకు బుల్డోజర్లు వస్తాయి. పుస్తకాలు తీసుకుంటాం అంటే దయ ఉండదు. బియ్యం తీసుకుంటాం అంటే దయ ఉండదు. చెప్పుల దుకాణంతో బతికేవారిని రోడ్డున పడేస్తారు. బిల్డింగ్‌లు నిర్దాక్షిణ్యంగా కూలగొడుతారు. తిరుపతి రెడ్డికి ఒక న్యాయం.. పేదోళ్లకు ఒక న్యాయమా..? కోర్టులు పని చేయని శని, ఆదివారాల్లో వచ్చి కూలగొడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. మనం పదేండ్లలో కన్‌స్ట్రక్షన్ చేస్తే.. రేవంత్ రెడ్డి డిస్ట్రక్షన్ చేస్తుండు. ఒక్క శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 12 వేల కోట్ల రూపాయాలు పెట్టి ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లు, అండర్ పాస్‌లతో పాటు ఎస్టీపీలు కట్టాం. మనం మంచి పనులు చేసుకుంటూ పోయాం. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 9 నెలల కాలంలో ఒక్క మంచి పని చేయలేదు. రియల్ ఎస్టేట్ దందా తప్ప ఒక్కటి మంచి పని చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# ములుగు మున్సిపాలిటి బిల్లును ఆమోదించండి

-మొదటిపేజీ తరువాయి

తో సమావేశమయ్యారు. ములుగు మున్సిపాలిటి అంశంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ ఘర్షణ వివరాలను గవర్నర్ కు వివరించారు. ములుగును మున్సిపాలిటీ గా మారుస్తూ 2022 లో గత ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. అయితే సాంకేతిక సమస్యలతో ఇప్పటి వరకు ములుగు మున్సిపాలిటికి నోచుకోలేదు. జీహెచ్ఎంసీ చట్ట సవరణల బిల్లులోనే ములుగు మున్సిపాలిటి అంశాన్ని చేర్చారు. జీహెచ్ఎంసీలో కోఆప్షన్ సభ్యుల సంఖ్యలను 5 నుంచి 9 కి పెంచుతు, మైనారటి కోఆప్షన్ సభ్యుల సంఖ్యను 2 నుంచి 5 కు పెంచుతూ చట్టసవరణ చేసారు. అదే బిల్లులో ములుగు మున్సిపాలిటి అంశం ఉండటంతో బిల్లుకు అప్పటి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదం తెలపలేదు. ఆ తర్వాత రాష్ట్రపతి కార్యాలయానికి బిల్లును పంపారు. దీంతో అప్పటి నుంచి బిల్లు పెండింగ్ లోనే ఉండిపోయింది. దీంతో ఆ బిల్లును ఆమోదించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్క గవర్నర్ ను విజ్ఞప్తి చేసారు. దీంతో పాటు ఆదిలాబాద్ లో ఈ మధ్య జరిగిన ఘర్షణ విషయాలనను, ప్రస్తుతం అక్కడ



నెలకొన్న పరిస్థితులను, ఆదివాసులు, మైనారిటీ వర్గాల మధ్య సఖ్యత కుదుర్చేలా ప్రభుత్వం వైపు నుంచి జరుగుతున్న ప్రయత్నాలను గవర్నర్ కు మంత్రి సీతక్క వివరించారు. గిరిజన ప్రాంతాల ప్రత్యేక పాలన అధికారిగా ఆదిలాబాద్ లో పర్యటించాలని గవర్నర్ ను సీతక్క కోరగా..గవర్నర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మీడియాలో సీతక్క మాట్లాడారు. ములుగు మున్సిపాలిటీ బిల్లుతో పాటు పెండింగ్లో వున్న ఇతర బిల్లులకు ఆమోదం తెలుపాలని గవర్నర్ ను కోరినట్లు చెప్పారు. ములుగు మున్సిపాలిటీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఉన్నందున....ములుగును మున్సిపాలిటిగా మార్చేందుకు ఏం చేయాలన్న దానిపై సీఎంతో చర్చిస్తామన్నారు. ములుగు లో ఓ గ్రామాన్ని దత్తత తీసుకునే ఆలోచనలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉన్నట్లు సీతక్క తెలిపారు. గ్రామాల జాబితాను గవర్నర్ కు పంపించినట్లు వివరించారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు సీతక్క వెల్లడించారు. ఆదివాసులు, గిరిజనుల హక్కులను కాపాడటంతో పాటు, వారి భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రధాన్యతనిస్తుందని సీతక్క మరో సారి స్పష్టం చేసారు. అయితే ములుగు మున్సిపాలిటి బిల్లు రాష్టపతి వద్ద పెండింగ్ లో ఉండటంతో ప్రభుత్వం ప్రత్యామ్నయ మార్గలను అన్వేశిస్తుంది. పెండింగ్ బిల్లును రికాల్ చేసి....ములుగును మున్సిపాలిటిగా మారుస్తూ కొత్త బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టేలా కసరత్తులు చేస్తోంది.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు..

## మంత్రి తుమ్మల షాకింగ్ కామెంట్స్

**ఖమ్మం:** ఖమ్మంలో అక్రమ నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యంత్రాంగం చాలా బాగా పనిచేసిందని ప్రశంసించారు. ఇవాళ(మంగళవారం) కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తాగునీరు విద్యుత్ పునరుద్ధరణ సకాలంలో పూర్తి చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ప్రకాశ్‌నగర్ బ్రిడ్జి మున్నేరు వరదల వల్ల మొత్తం 24 స్పాన్స్‌లో తొమ్మిది స్పాన్‌లు పక్కకు జరిగాయని అన్నారు. ఒక్కో స్పాన్ యథాతథ స్థితిలో బేరింగ్‌లు మార్చి పెట్టాలంటే పది రోజులు సమయం పడుతుందని చెప్పారు. బిల్డ్ కాన్ కంపెనీ నిర్వాహకులు బ్రిడ్జి మరమ్మతు పనులు చేస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడు నెలల్లో బ్రిడ్జిని యథాతథ స్థితికి తెస్తామని వివరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా మున్నేరు పాత చప్టాపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. రిటైనింగ్ వాల్ రీ డిజైన్‌పై అనుభవం ఉన్న కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు వెల్లడించారు. నిపుణుల నివేదిక ఆధారంగా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వందేళ్లకు విపత్తుల వల్ల ఇబ్బందులు లేకుండా మున్నేరు రిటైనింగ్ వాల్...డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మున్నేరుకు వరద తగ్గగానే పది రోజుల్లో ప్రకాశ్‌నగర్ వద్ద కాజ్‌వేపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారుల వల్ల రింగు రోడ్డు ఏర్పాటుకు మార్గం సుగమైందని చెప్పారు. జాతీయ రహదారుల రింగు రోడ్డు వల్ల ఖమ్మంలో ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఉండబోతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం టూ సూర్యాపేట... ఖమ్మం టూ కోదాడ జాతీయ రహదారి పూర్తి అయిందని అన్నారు. ఖమ్మం టూ కురవి జాతీయ రహదారి పనులు వచ్చే ఉగాది నాటికి పూర్తి అవుతాయని వివరించారు. ఆయిల్ ఫాం పై ఇంపోర్ట్ టాక్స్ పెంచడం వల్ల పామాయిల్ రైతులకు అదనపు లాభాలు వస్తాయని చెప్పారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంచి మనస్సుతో పామాయిల్ రైతులకు మేలు చేశారని తెలిపారు. కరవు కాటకాలు విపత్తుల వల్ల ఆయిల్ ఫాంకు ఎలాంటి నష్టం రాదని చెప్పారు. తెలంగాణ రైతాంగం ఆయిల్ ఫాం సాగుబాట పట్టాలని సూచించారు. వరదల వల్ల రైతు రుణమాఫీ కుటుంబ నిర్దారణ ఆలస్యమవుతుందని చెప్పారు. ప్రస్తుతం వచ్చిన డేటా వరకు రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆఖరి రైతు వరకు రుణమాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

# ప్రజల వద్దకే పాలన

-మొదటిపేజీ తరువాయి

నెగిటివిటీ రాకుండా ఉండేందుకు ప్రభుత్వం మండల స్థాయి సమస్యల పరిష్కారం కోసం అక్కడే ప్రజావాణి పెట్టేలా కార్యకరణ సిద్ధం చేసింది ఆ దిశగానే అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా కేంద్రాలకు వచ్చి ప్రజావాణిలో సమస్యలు చెప్పుకునే బాధితులు.. అవే సమస్యలను మండల కేంద్రాల్లో అందజేయాలని సూచిస్తున్నారు ఉన్నతాధికారులు. మండల కేంద్రాల్లో కొన్ని సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని, ఎమ్మార్వో ఆఫీసుల్లో అర్జీలు ఇవ్వాలని చెబుతున్నారు. మండల స్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించగలిగితే జిల్లా స్థాయిలో ఇతర సమస్యలపై దృష్టి పెట్టేందుకు వీలు కలుగుతుందని అంటున్నారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేశారు అధికారులు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరవుతారు. ప్రజావాణి కార్యక్రమంలో బాధితులు ఇచ్చే దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, మండల స్థాయిలో పరిష్కారం కాని వాటిని జిల్లా స్థాయికి పంపించాలన్నారు. అయితే ఆ విషయం ఫిర్యాదుదారుడికి స్పష్టంగా చెప్పాలన్నారు. సాధ్యమైనంత వరకు ఫిర్యాదులను మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. మండల స్థాయిలో ఫిర్యాదు చేసిన 15 రోజుల తరువాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే.. బాధితులు జిల్లా కేంద్రానికి రావాలని చెబుతున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి వచ్చి వారి సమస్య పరిష్కారానికి సంబంధించిన అప్ డేట్ తెలుసుకోవాలని చెబుతున్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రజావాణికి వచ్చినా పరిష్కారం కాని సమస్యలపై ప్రత్యేక దృష్టిపెడతారు.



ఇక ప్రజావాణి విషయంలో కాంగ్రెస్ భారీ అంచనాలు పెట్టుకున్నా ఆ స్థాయిలో ఈ కార్యక్రమం సక్సెస్ అయిందని చెప్పలేమంటున్నారు ప్రజలు. గత బీఆర్ఎస్ హయాంలో అర్జీలు తీసుకున్నట్టే ఇప్పుడు కూడా ఫిర్యాదుదారులనుంచి దరఖాస్తులు తీసుకుంటున్నారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారుకొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇతర పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు కూడా జరగాల్సి ఉంది. సిక్స్ గ్యారెంటీస్ అమలుకు కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వం లింకు పెట్టింది. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో చాలా మంది ఎదురు చూస్తున్నారు. కొత్తవి వచ్చినా, పాత వాటిలో అనర్హులకు కోత పెట్టాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. తద్వారా పథకాలు అనర్హులకు అందకుండా చెక్ పెట్టవచ్చని ఆలోచిస్తోంది.

## రేవంత్ రెడ్డికి షాక్

-మొదటిపేజీ తరువాయి

జారీచేసింది. ఈ రోజు జరిగిన విచారణకు మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహ, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ హాజరు కాలేదు. ఈడీ కేసు విచారణలో నిందితులు హాజరు కాకపోవడంపై నాంపల్లి ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ రోజు విచారణకు మినహాయింపు ఇచ్చేందుకు అంగీకరించింది. తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. ఆ రోజు సీఎం రేవంత్ సహా నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది.

### ఇదీ నేపథ్యం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూశారని ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయడంతో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. తర్వాత బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. ఏసీబీ అధికారులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసే సమయంలో ఆయన వద్ద ఉన్న బ్యాగులో రూ.50 లక్షల నగదు ఉంది. ఆ నగదు అక్రమంగా చలామణి జరిగిందని ఏసీబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి రిఫర్ చేసింది. ఓటుకు నోటు కేసులో ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు.

### ఈడీ విచారణ

ఓటుకు నోటు కేసులో ఏసీబీ విచారణతోపాటు ఈడీ విచారణ కూడా జరుగుతోంది. ఏసీబీ కేసును ఇతర రాష్ట్రానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ కేసును విచారించిన సర్వోన్నత న్యాయస్థానం మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు అంగీకరించలేదు. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి సీఎం అయినందున కేసు దర్యాప్తు విషయంలో జోక్యం చేసుకోవద్దని రేవంత్ రెడ్డికి స్పష్టం చేసింది. ఓటుకు నోటు కేసులో జెరూసలెం మత్తయ్య ఒక్కరే ఏసీబీ కేసు, ఈడీ కేసులో విచారణకు హాజరవుతున్నారు. మిగతా నిందితులు గైర్హాజరు అవుతున్నారు. విచారణ మినహాయింపు కోరుతూ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈడీ కేసులో నాంపల్లి కోర్టు తాజా ఆదేశాలతో అక్టోబర్ 16వ తేదీన ఏం జరగనుందనే ఉత్కంఠ నెలకొంది.

## మరో నాలుగు రోజులు భారీ వర్షాలే..



తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి వైపునకు వంగి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భువనగిరి జిల్లాల్లోనూ ఈదురుగాలులతో వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు భారీగా ఈదురుగాలులతో వర్షాలు పడే సూచనలున్నాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## సాగు నీరు అందించాలని రోడ్డుపై రైతుల ఆందోళన.. దెబ్బకు దిగొచ్చిన అధికారులు



**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 24 :** వ్యవసాయానికి సాగు నీరు అందించాలని రైతులు రోడ్డుకు కట్టెలు అడ్డుగా పెట్టి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో దెబ్బకు దిగివచ్చిన అధికారులు నీటిని విడుదుల చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామ రైతులు సాగు నీరును అందించాలని నిరసన తెలిపారు. గిర్నూర్ గ్రామ సమీపంలోని ఆర్అండ్‌బీ ప్రధాన రహదారైన ఇచ్చోడ-సోనాల రోడ్డుపై మంగళవారం దాదాపు వందకుపైగా మంది రైతులు కాలువల ద్వారా సాటిని విడుదల చేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పదిహేను రోజులుగా వర్షాలు పడకపోవడంతో చేతికొచ్చిన పత్తి ఎండి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బజార్‌హత్నూర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు సాగు నీటిని విడు దల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రెండు గంటలపాటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయా యి. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ తిరుపతి ఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి వెంటనే కాలువల్లోకి నీటిని విడుదల చేశారు. ఈ ఆందోళనలో పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, రైతులు ఉప్పు సాయి, చట్ల మధూకర్, కొడిమేల చిన్నయ్య పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఏకస్వామ్యం వైపుగా జమిలి ఎన్నికలు

'ఒకే దేశం ఒకే పన్ను' నినాదం తర్వాత, నేడు 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' అనే యజ్ఞం కోసం కేంద్రం సిద్ధమైపోయినట్టుంది. గత సంవత్సరమే మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయడం, అది సిఫారసులు ఇవ్వడం, కేంద్ర మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడం, ప్రభుత్వం అందుకు అనుగుణంగా సన్నద్ధం కావడం జరిగిపోతోంది. ఈ సిఫారసుల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం జరుగుతుంది. ఒకవేళ లోక్‌సభ ఎన్నికలకు ముందు ఏదైనా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం జరిగితే, వాటి కాలపరిమితి కూడా లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత, ఆ రాష్ట్రాలు మరలా లోక్‌సభతో కలిపి ఎన్నికల కోసం సిద్ధం కావాల్సి ఉంటుంది. ప్రభుత్వం వాదన ప్రకారం, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుంది. ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. ఎన్నికల నిర్వహణలో మరింత సౌలభ్యం ఏర్పడుతుంది. ఎన్నికల కోడ్ మాటిమాటికి లేకపోవడం కారణంగా వివిధ సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు తొలగుతాయి. కాబట్టి పరిపాలనలో అడ్డంకులు లేకుండా సున్నితంగా ముందుకు నడుస్తుంది. ప్రతిపక్షం ప్రకారం, భారతదేశం ఫెడరల్ రాజ్యాంగం స్వభావంతో ఉంది. కేంద్రం హక్కులు కేంద్రానికి ఉన్నాయి. రాష్ట్రాల హక్కులు రాష్ట్రాలకు ఉన్నాయి. ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే నినాదం కింద రాష్ట్రాలు తమకంటూ ఒక ఉనికిని కోల్పోతాయి. ఈ కొత్త విధానం ఎన్నో కొత్త సమస్యలను సృష్టి స్తుంది. లోక్‌సభలో ఏదైనా ఒక ప్రభుత్వం ఏర్పడినప్పుడు, ఆ ప్రభుత్వం సక్రమంగా పనిచేయకపోతే, ఆ ప్రభుత్వం మీద అవిశ్వాసం ఏర్పడినప్పుడు, ఆ ప్రభుత్వం పడిపోయి మరలా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉంటుంది. కానీ, జమిలి ఎన్నికల ప్రకారం, ఈ అవకాశం ప్రజలకూ, ప్రజాప్రతినిధులకూ దొరక్కుండా పోతుంది. అంటే, ఒకసారి మనం ఎన్నుకుంటే, ఆయా ప్రభుత్వాలు ఎలా పరిపాలన చేసినా సరే, అవిశ్వాస తీర్మానం అనేది అసాధ్యం అయ్యేలా వాస్తవ పరిస్థితి ఉంటుంది. ఒకవేళ, కేంద్ర ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వచ్చేటప్పుడు, రాష్ట్రాల అసెంబ్లీల పరిస్థితి ఏమవుతుంది? ఇదే పరిస్థితి రాష్ట్రాలలో కూడా రావచ్చు. అప్పుడు లోక్‌సభ గడువు వరకు ఆ రాష్ట్రాలు వేచి ఉండాలా? అంతవరకూ ఆయా రాష్ట్రాల్లో ప్రెసిడెంట్ రూల్ విధిస్తారా? కనీస ప్రజాస్వామ్య హక్కులు ఇవ్వరా? నోట్ల రద్దు సమయంలో కూడా దేశానికి ఏదేదో మంచి జరిగిపోతుందనీ, ఇదో మహా యజ్ఞం అనీ నమ్మించారు. జీఎస్టీ సమయంలో కూడా ఇలానే నమ్మించారు. వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. ఖర్చు తగ్గుతుందనే సాకుతో దేశమంతా ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం అనేది పార్లమెంటరీ రాజ్యాంగానికి, ఫెడరల్ విధానానికి విరుద్ధం. 2014 నుండి ఎన్నికలు మరింత ఈవెంట్ మేనేజ్మెంట్‌గా మారిపోయాయి. ఎన్నికలు ఒక భారీ వ్యాపారం అయ్యాయి. ఎలక్టోరల్ బాండ్ల కుంభ కోణం మనకు తెలిసిందే. వ్యాపారాలు నిశ్చయంగా ధనిక వర్గానికి మాత్రమే ప్రయోజనం ఇస్తాయి. అలానే, వ్యాపారంగా రూపొందిన ఎన్నికలు కూడా. ప్రజలకు ప్రజాస్వామ్యం అనే మాటలు చెబుతూ, ఒకవైపు కార్పొరేట్లు, మరోవైపు విపరీతంగా డబ్బు బలం ఉన్న ధనిక పార్టీలు కుమ్మక్కై మొత్తం ఎన్నికలని హైజాక్ చేసి దేశమంతా ఒకే పార్టీ ఉండేలా శాసించే పరిస్థితి రావచ్చు. ముఖ్యంగా 1990 తర్వాత ప్రారంభమైన ప్రపంచీకరణ ప్రజా ప్రయోజనాలను పక్కకు తోసి, పాలసీల్లో కార్పొరేట్ వర్గం ప్రయోజనాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 2014 తర్వాత ఇది మరింత తీవ్రస్థాయికి చేరుకుంది. ప్రశాంత్ కిషోర్‌ల ప్రవేశంతో ఎన్నికల రూపురేఖలే మారిపోయాయి. దేశంలోకి విపరీతంగా వచ్చి పడుతున్న పెట్టుబడులకు ఒక సానుకూలమైన ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు కావాలి. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారీ వర్గానికి తమకు ఇబ్బంది కలగని, తమ పాలనా విధానాలకూ, తమ వ్యాపార ప్రయోజనాలకూ అడ్డంకులు లేని ఒక సున్నితమైన ఆర్థిక విధానం కావాలి. ఎన్నికలు దేశమంతా ఒకేసారి నిర్వహిస్తే ప్రయోజనం పొందేది. ఎన్నికల ఈవెంట్ మేనేజ్మెంట్ నిర్వహించగలిగే బీజేపీ లాంటి బలమైన పార్టీలే. చిరునామా కోల్పోయేది రాష్ట్రాలకు సంబంధించిన చిన్న పార్టీలే. ఎన్నికల మీద మరింత భారీగా పెట్టుబడులు చేరతాయి. కాబట్టి ఖర్చు తగ్గడం అనేది జరగదు. ఎన్నికల నిర్వహణ మరింత సులభం అవుతుందనే వాదన అర్థం లేని మాట. ఎన్నికలను నిర్వహించే ఎన్నికల కమిషన్ ఇలా ఎన్నికల నిర్వహణ కష్టం అవుతుందని ఏనాడైనా చెప్పినట్టు భారత పౌరులు విన్నట్టు లేదు. ఇంతవరకు ఎన్నికల నిర్వహణలో వైఫల్యాలను మనం చూడ లేదు. అలానే, సంక్షేమ పథకాలకు ఎన్నికల కార ణంగా ఆయా రాష్ట్రాల్లో ఇబ్బంది వచ్చినట్టు ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవు. ఒకవేళ అలాంటి సమస్యలు ఉంటే అవి ప్రభుత్వం వైఫల్యం అవు తుంది. కానీ, ఎన్నికలు అందుకు కారణం కావు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలకు సమయం ఆదా అవుతుందనేది మరో వాదన. రెండు సార్లు ఓటు వేసే ప్రజలు ఒకసారే ఓటు వేస్తారు అని. కానీ ప్రజలకు ఈ ఒక్క రోజూ ఆదా చేసేసినంత మాత్రాన వారికి ఒనగూడే ప్రయోజనం ఏమీ ఉండదు. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు దేశమంతా జరిగి, ఆ తర్వాత ఎలాంటి సమస్య వచ్చినా సరే మరలా ఐదు సంవత్సరాల వరకు ఎన్నికలు నిర్వహించని పరిస్థితి ఉన్నప్పుడు వినడానికి బాగానే ఉంటుంది. కానీ ప్రజాస్వామ్యం మెల్లమెల్లగా ఏకస్వామ్యంలోకి పయనిస్తుంది. లోక్‌సభకు అనుగుణంగా రాష్ట్రాలలోని శాసన సభలు తమకు తాము సర్దుకోవడం అలవాటు చేసుకుంటాయి. ఇలా సర్దుకోవడం పరోక్షంగా ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేసి కేంద్రాన్ని బలోపేతంగా మార్చుతుంది. అప్పుడు వీరు కలలుగనే హిందూ రాష్ట్రం ఇంకా ఎంతో దూరంలో ఉండదు. ఎన్నికలు మాటిమాటికీ నిర్వహించేటప్పుడు ఏదైనా పాలనాపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు వాటిని సులభతరం చేయడానికి మారుతున్న కాలంతో పాటు ఎన్నికల పద్ధతులు మరింత ఆధునికీకరణం చేయడానికి ప్రయ త్నాలు జరగాలి. అంతేగాని మొత్తం ఎన్నికలన్నిటినీ ఒక దగ్గరే ప్యాకింగ్ చేసే పద్ధతులు ప్రజలకు ఏ విధమైన ప్రయోజనం అందించవు. ఏవైనా ప్రయోజనాలు అంది స్తే బలమైన పార్టీలకూ, స్వేచ్ఛా వాణిజ్యం చేస్తున్న కార్పొరేట్ వర్గానికి మాత్రమే. ప్రజలు కనీస హక్కులు కూడా కోల్పోయే పరిస్థితి ఎంతో దూరంలో లేదు.

# ఏకాత్మతా మానవవాద సిద్ధాంత కర్త


కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబం లో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎంఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే



సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్థిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్థిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# తెలుగు సాహిత్య వైతాళికుడు

గాంధేయ వాదిగా, న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీ నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే. సాంఘిక, ఆర్థిక అసమాన తలను తొలగించి, కులవ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, మాలపల్లి అనే విప్లవాత్మకమైన నవలను రచించడం, తన దృక్పథానికి మద్దతుగా, సహ పంక్తి భోజనాలు నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఉన్నవ లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూరుపాడు గ్రామంలో 1877 డిసెంబరు 4వ తేదీన శ్రీరాములు, శేషమ్మ దంపతులకు జన్మించి, ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగించాడు. 1897లో గుంటూరులో మెట్రిక్యులేషన్ చదివాడు. 1906లో రాజమండ్రి ఉపాధ్యాయ శిక్షాణా కళాశాలలో శిక్షణ పొందాడు. 1916లో ఐర్లాండ్, డబ్లిన్ ?లలో బారిష్టర్ చదువు సాధించాడు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా విశేషమైన కీర్తి పొంది, సాహిత్యం ద్వారా హరిజనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. 1900 లో గుంటూరులో "యంగ్?మెన్స్ లిటరరీ అసోసియేషన్?"ను స్థాపించాడు. 1902లో అక్కడే వితంతు శరణాలయాన్ని స్థాపించాడు. వీరేశలింగం స్థాపించిన



వితంతు శరణాలయాన్ని 1906 లోను, పూనాలోని కార్వే మహిళా విద్యాలయాన్ని, 1912 లోను సందర్శించి అనుభవాలను లక్ష్యానికి జోడించారు. 1913 లో జొన్నవిత్తుల గురునాథంతో కలసి విశాలాంధ్ర పటం తయారు చేశాడు. లక్ష్మీనారాయణ 1900లో గుంటూరులో ఉపాధ్యాయ వృత్తి, 1903లో అక్కడే న్యాయవాద వృత్తిని, 1908లో ర్యాలీ కంపెనీలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షివిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. 1917 లో మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశాడు. 1922లో గుంటూరులో శారదానికేతన్?ను స్థాపించి బాలికలకు విద్య నేర్చుకునే అవకాశం కల్పించాడు. 1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావరణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాలపల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం. 1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్యగ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలా చారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమగీతం, సమతాధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు. ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వరరావు పీఠిక వ్రాస్తూ, "ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామాన్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమకూర్చాయి" అని కొనియాడాడు. అందుకే తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది. మాలపల్లి, నాయకురాలు, బుడబుక్కల జోస్యం, స్వరాజ్య సోది, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు. ఇక 1923 లో కాంగ్రెసు స్వరాజ్య పార్టీలో చేరాడు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా ఎన్నికై, పల్నాడు సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1931లో ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో చేరినందుకు, 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో చేరినందుకు జైలు శిక్ష అనుభవించా డు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధునిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

## అంతరిక్ష వాస్తుశిల్పి సతీష్ ధావన్

భారత దేశం గర్వించదగిన అంతరిక్ష శాస్త్రవేత్త సతీష్ ధావన్. ఆయన్ను భారత ఎక్స్పెరిమెంటల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ ప్రయోగాత్మక (ద్రవ డైనమిక్స్ పరిశోధన) కు పితామహుడిగా పరిగణిస్తారు. అల్లకల్లోలం మరియు సరిహద్దు పొరల రంగంలో అత్యంత ప్రసిద్ధ పరిశోధకులలో అగ్రగణ్యుడుగా భావిస్తారు. గణితం, ఏరోస్పేస్ ఇంజనీరింగుల్లో డబల్ పి.హెచ్.డి సాధించి, ధావన్ గ్రామీణ విద్యలోను, రిమోట్ సెన్సింగు, ఉపగ్రహ సమాచారాల లోను పరిశోధనలు చేసాడు. వాటి ఫలితంగానే ఇన్‌శాట్, ఐఆర్ఎస్, పిఎస్ఎల్‌విలు రూపొందాయి. స్పేస్ కమిషను ఛైర్మనుగా, ఇస్రో ఛైర్మనుగా భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖలో సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించాడు. భారత దేశపు మొట్టమొదటి సూపర్‌సోనిక్ విండ్ టన్నెల్‌ను నిర్మించాడు. భారత దేశపు అత్యున్నత పురస్కారాలు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పొందాడు. విశిష్ట పూర్వ విద్యార్థి పురస్కారం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, విశిష్ట పూర్వ విద్యార్థి కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, 1969 అవార్డు పొందాడు. సతీష్ ధావన్ (1920 సెప్టెంబరు 25 – 2002 జనవరి 3) శ్రీనగర్ లో జన్మించిన ధావన్, భారత దేశం, అమెరికాలో తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసాడు. టర్బులెన్స్, బౌండరీ లేయర్స్ రంగాల్లో ఆయనను అత్యున్నత స్థాయి పరిశోధకుల్లో ఒకరిగా పరిగణిస్తారు. ఆయా రంగాల్లో ఆయన శక్తి సామర్థ్యాలు భారత స్వదేశీ అంతరిక్ష కార్యక్రమ అభివృద్ధికి దోహద పడింది. 1972 లో ఎమ్.జి.కె. మీనన్ తరువాత, ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ప్రొఫెసర్ సతీష్ ధావన్ సమాజాన్ని మార్చే మార్గంగా టెక్నాలజీని, ముఖ్యంగా హై టెక్నాలజీని చూసిన మానవతా వాది. భారతదేశం యొక్క అత్యంత విజయవంతమైన అంతరిక్ష కార్యక్రమానికి వాస్తుశిల్పి సతీష్ ధావన్. ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న లాహోరు లోని యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్ నుండి బాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ, మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ, ఇంగ్లీషు సాహిత్యంలో ఎమ్.ఏ డిగ్రీ పొందాడు. 1947 లో మిన్నియా పోలిస్ లోని యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగులో ఎమ్.ఎస్., కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగులో డిగ్రీ, ఆ తరువాత 1951 లో డా. హాన్స్ డబ్ల్యు లేప్‌మ్యాన్ మార్గదర్శకుడిగా గణితం, ఏరోస్పేస్ ఇంజనీరింగుల్లో డబుల్ పి.హెచ్.డి పొందాడు. డా. ధావన్ స్పేస్ కమిషను ఛైర్మనుగా, ఇస్రో ఛైర్మనుగా (1972%–%1984) భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖలో సెక్రెటరీగా పని చేశాడు.

# దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్
- కాళేశ్వరం-మంథని- రామగిరి సర్క్యూట్ అభివృద్ధి చర్యలు
- గౌతమేశ్వర ఆలయం వద్ద 2027 పుష్కరాల నిర్వహణకు చర్యలు
- సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళా భారతి నిర్మాణానికి స్థలం గుర్తింపు
- దేవాలయాలు, పర్యాటక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని ప్రాంతంలోనే దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు.మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మంథని లోని మహా లక్ష్మి దేవాలయంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత రావు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ....** కాళేశ్వరం దేవాలయం, మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామని అన్నారు. కాళేశ్వరం -మంథని- రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాళేశ్వరం దేవాలయం లోపల, పరిసరాలో అభివృద్ధి పనులు చేపట్టే భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామని అన్నారు. గోదావరి నది ఏ రకంగా శుభ్రం చేయాలి, పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన షవర్, మహిళలకు స్నానాల గదుల ఏర్పాటు మొదలగు అంశాలను చర్చించామని అన్నారు. మంథనిలోని మంత్రపూట క్షేత్రంలో బౌద్ధ కాలం జన కాలం నాటి విగ్రహాలు దొరికాయని, ఇక్కడ దేవాలయాలను సందర్శించి పెద్దలు, అర్చకులు అధికారులతో చర్చించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు.



**దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు :**మంథనిలోని దేవాలయాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు , వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాల కల్పన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు.దేవాలయాల అభివృద్ధికి రూపొందించే ప్రణాళికల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్నా యని, దానికి సంబంధించి ఘాట్ అభివృద్ధి ప్రణాళికలు రూపొం దించాలని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కారాల సమయంలో పార్కింగ్ ఎక్కడ చేయాలో పరిశీలిం చాలని అన్నారు.మంథనిలో ఉన్న దేవాలయానికి ఒక గుడి నుంచి మరో గుడికి హెరిటేజ్ వాకింగ్ చేసే దిశగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళాభారతి లాంటి భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని అన్నారు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....**మంథని పట్టణంలో 6 దేవాలయాలు 2 కిమి రెడియస్ లో ఉన్నాయని అన్నారు. సిలేశ్వర సిద్దేశ్వర దేవాలయం పురావస్తు శాఖ పరిధిలో ఉంటుందని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్, షవర్లు, స్నానపు గదులు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, స్కంద పురాణం క్రింద గౌతమేశ్వర ఆలయ పురాణం తెలుసుకొని దీనికి సంబంధించి లైట్ షో, వాటర్ షో ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న మహాలక్ష్మి చెరువు ఆక్రమణలు తొలగించి పునరుద్ధరిస్తామని, చెరువులో డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకశాఖ పరిధిలో రామగిరి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దార్, పురావస్తు శాఖ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు నిధులు కేటాయించాలి



- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని దేవాలయాలకు నిధులు కేటాయించాలని కోరుతూ మంథని విద్యార్థి సంఘం నాయకులు,లక్ష్మీ నారాయణ టెంపుల్ మాజీ డైరెక్టర్ బెజ్జంకి డిగంబర్ దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కు వినతిపత్రం అందించారు.అలాగే వేద పాఠశాల నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మంథనిలో పర్యటించి దేవాలయాలను సందర్శించారు.

# మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ గా మనోహర్




**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మునిసిపల్ ఇన్చార్జి కమిషనర్ గా మనోహర్ ను నియమిస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేసిన మల్లికార్జున స్వామిని కలెక్టర్ హైదరాబాదులోని సి సి ఎం ఎ కార్యాలయానికి సరెండర్ చేయగా మంథని మున్సిపల్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ కు ఇన్చార్జి బాధ్యతలు కలెక్టర్ అప్పగించారు.

# ఘనంగా ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం




**అగ్నిధార న్యూస్ మంథని :** జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్ ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంథని లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.చదువుతో పాటు సేవా కార్యక్రమాలు కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో పీ ఓ ఎల్ ఆర్ కే రెడ్డి, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుమల్ , శ్రీదేవీ, దీపరాణి, కొమరయ్య, సిబ్బంది రాజన్న, బియ్యబని, అనసుర్య, ప్రభాకర్ పాల్గోన్నారు.

# సమ్మె పత్రన్ని అందజేసిన మిషన్ భగీరథ కార్మికులు



- సానుకూలంగా స్పందించినా రాయికోడ్ మండల ప్రత్యేక అధికారి జగదీష్.
- పరిష్కారానికై కృషి చేస్తాం ఎంపీడీఓ:షరీఫ్.

**అగ్నిదారన్యూస్"( సంగారెడ్డి)" :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలములో పాంపాడ్ మిషన్ భగీరథ ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు జీతాల జాడే లేదు, పని చెపించుకుంటున్న మిషన్ భగీరథ అధికారులు జీతాలు అడుగుతే జవాబే లేదయే ఇదే పరిస్థితి గత 2 సంవత్సరాల నుండి సాగుతుంది. అష్టకష్టాలు పడుతున్న మిషన్ భగీరథ కార్మికులు కుటుంబ పోషణ బరమైతుంది అంటున్న కార్మికులు ప్రాజెక్టులో కాంట్రాక్టర్లు మారుతున్న సమయానికి వేతనాలు అందని వైన్యం, ప్రస్తుతం 3 నెలల 18 రోజుల బకాయి వేతనాలు చెల్లించాని కాట్రాక్ట్, కాంట్రాక్టు ఇవ్వకపోయినా మి వేతనాలు నేను ఇస్తానన్న సంగారెడ్డి జిల్లా మిషన్ భగీరథ అధికారి ఎస్సి, చెప్పిన మాటలు, మట్టిలో కొట్టుకపాయే కాంట్రాక్టు కింద పని చేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు గత 10 సంవత్సరాలు గడుస్తున్న అదే నెలసరి వేతనాలు 10 వేయ్యాల రూ.. మాత్రమే చెల్లిస్తున్న కాంట్రాక్టు ఆ 10 వెయ్యల రూ.. కూడా సమయానికి రావయే ఇన్ని ఇబ్బందులు ఉన్న మేము ఎలా సహించాలి ఇంక్కెన్నలు ఇదే జీతాలకు పని చెయ్యాలి అంటు పాంపాడ్ మిషన్ భగీరథ కార్మికులు కన్నీరు అవుతున్నరు.

# గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు



**అగ్నిధార న్యూస్( సంగారెడ్డి జిల్లా):** జహీరాబాద్ నియోజకవర్గ ము ఝరాసంగం మండలంలోని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల ఆడిట్ ప్రారంభమైంది. ఆదాయ, వ్యయాలపై అధికారులు లెక్కలు తీస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీలు చేసిన ఖర్చులు, వాటికి సంబంధించిన బిల్లులు, ఓచర్లు సరిగ్గా ఉన్నాయో, లేవో పరిశీలించారు. ఝరాసంగం మండల వ్యాప్తంగా 33 గ్రామపంచాయతీ ఉండగా మంగళవారం మేదపల్లి, నర్సాపూర్, దేవరంపల్లి, గంగాపూర్, కప్పాడ్ గ్రామాలకు సంబంధించిన ఆడిట్ జరిగినట్టు ఆడిటర్ శంకర్ తెలిపారు. ప్రతిరోజు 5 గ్రామాలకు సంబంధించిన ఆడిట్ జరుగుతుందని వివరించారు.

# ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం




**అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా) :** జహీరాబాద్ నియోజకవర్గ ము,జహీరాబాద్ పట్టణంలో సెప్టెంబర్ 24న వశిష్ట డిగ్రీ కళాశాల యందు ఎన్ఎస్ ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వ హించారు . ఈ కార్యక్రమంలో వి ద్యార్థులు, ఉపన్యాసకులు ప్రిన్సి పాల్ పాల్గొన్నారు. విద్యార్థులు పాటలు పాడి ఆటలు ఆడారు కళాశాల ప్రిన్సిపల్ జి సిద్ధారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవా దృక్పథం కలిగి ఉండాలని అన్నారు, దానివలన "మనవసే వయే మాధవ సేవ"అని అన్నారు కళాశాల యందు రెండు యూని ట్లు వచ్చాయి యూనిట్ 1 అధ్య క్షులు టి. అమర్నాథ్ మాట్లాడుతూ మూడు గ్రాముల యందు యూనిట్లను నిర్వహించి పరిశు భ్రతను గురించి నేర్పించినామని పేర్కొన్నారు. యూనిట్ 2 అధ్యక్షులు మారుతిరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సాయం చేయడం నేర్చుకోవాలని పేర్కొన్నారు కళాశాల పోషకులు సంజీవరావు, కృష్ణ, శశికాంత్ ,శిల్ప సంగన్న భార్గవి భాగ్యలక్ష్మి, లతా, ముబిన్ మొదలైన వారు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి M.R. సునీత



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లాలోని కోర్టుల పరిధిలో శనివారం నిర్వహించే జాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధానన్యాయమూర్తి M.R. సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ లో సమస్యను సత్వరమే పరిష్కరించుకోవచ్చు అన్నారు. కక్షిదారులు రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్,సివిల్, చిన్న చిన్న కుటుంబ కలహాలు, సరిహద్దు వివాదాలు, వివాహ కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై లోక్ అదాలత్ వేదిక ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

# ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ఎదగాలి

సేవాసమితి చైర్మన్ మనాలి ఠాకూర్...



**అగ్ని ధార న్యూస్,( రామగుండం): :** ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా తనకు తానుగా ఎదగాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళ సాధికారత కార్యక్రమాలలో హాజరై మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్ లోని ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇదే క్రమంలో పేద, మధ్య తరగతి మహిళల కోసం ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఆయా డివిజన్లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు నిరుపేద మహిళా కుటుంబాలను గుర్తించాలని సూచించారు. వారికి అన్ని విధాలుగా అండగా నిలిచి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాడు గప్పాలు నేడు గొప్పలు నమ్మిన రైతన్నలకు నామాలు

గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను తూచ తప్పకుండా కాఫీ కొడుతున్నరని ప్రతి విషయంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని అనుసరించి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందని ఎన్నికల వేల పెద్ద గప్పాలు కొట్టి అవినెరవేర్చలేకఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్నారని కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మాటిమాటికి ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, బి ఆర్ ఎస్ ప్రభుత్వ విధానంలో న్యాయం జరిగిందా కె సి ఆర్ లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశాడా? అని రైతులను ప్రజలను తిరిగి ప్రశ్నిస్తున్నారు? కెసిఆర్ పాలన నచ్చకే మీకు ఓటు వేశారు అన్నది మర్చిపోయి మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడితే ఆ సమస్యలను పరిష్కరించే మార్గాలను వెతకాలి కానీ ఎదురు దాడి చేయడం అధికారంలో ఉన్నప్పుడు సంస్కారవంతంగా ఉండదని ఆయన అన్నారు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ నాయకులు నాడు ఏకకాలంలో రుణమాఫీ, వంద రోజుల్లో రుణమాఫీ, రైతుల ప్రభుత్వం, ఆంక్షలు లేని రుణమాఫీ ఇలా ఎన్నో ఊకదంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టి నైతిక విలువలను మరచి అధికారంలోకి వచ్చి అర సంవత్సరం పూర్తయిన కుంటిసాకులతో కాలయాపన చేస్తుందని ఇప్పటికైనా పరిష్కార మార్గాలను అన్వేషించి ఒక నియమ నిబద్ధతతో పరిపాలన చేయాలని, కక్ష సాధింపు చర్యలుమని మీ వ్యక్తిగత కొమ్ములాటలతో ప్రజలకు రైతులకు అధికారులకు ఇబ్బంది లేకుండా పాలన చేయాలని లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురవుతారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఎదురు దాడులు మానుకొని ప్రజా పాలన చేయాలని,చేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

# తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించండి

వనపర్తిజిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్ష్ సురభి



**అగ్ని ధార న్యూస్ వనపర్తిజిల్లా :.** తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ సమ్మరీ కింద బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలనివనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితా పై సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవల్ అధికారి ఉండాలని, ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి కొత్త ఓటర్ల నుండి ఫారం 6 తీసుకోవడం, మరణించిన, శాశ్వతంగా తరలిపోయిన వారి వివరాలు ఫారం ,8 లేదా 7 లో తీసుకోవడం జరగాలని సూచించారు. బూత్ లెవల్ సుపర్వైజర్లు, ఏ . ఈ. అర్. ఒ లు పక్కగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కొరకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉంచుకొని ఈ ఆర్. ఒ నెట్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. కొత్త ఓటర్ల ఎపిక్ కార్డులు ప్రింటింగ్ నిమిత్తం వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. మరణించిన లేదా శాశ్వతంగా తరలిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆర్డీఓ ను ఆదేశించారు. ఓటరుజాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ నాయక్, వనపర్తి తహసిల్దార్ చాంద్ పాషా, ఈ డి.యం. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలం పరిశీలన....



**అగ్నిధారా న్యూస్, మేడిపల్లి మండలం, సెప్టెంబర్ 24:**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని వరి మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి రైతులకు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో కాండం తొలిచేపురుగు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు వరి దుబ్బుదశలో కార్బోఫ్యూరాన్ 3జి గులికలు ఎకరానికి 10 కేజీలు వేసిన రైతులు వరి పొట్ట దశలో క్లోరాంతరానీలీప్రోలు 0.3 మీ. లీ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని,సుడిదోమ ఉధృతి కనిపించినట్లయితే ఏసి ఫేట్ 1.5 గ్రా లేదా డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రా మందును లీటర్ నీటిలో కలిపి కాండం తడిచే విధంగా పిచికారి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సురేందర్ నాయక్, నరేందర్, అనిల్ , సాయి ప్రియ, ప్రవంతి , రైతులు శేఖర్ ఉన్నారు.

# కార్యకర్తలే పార్టీకి అసలైన బలం, బలగం...



## మేడిపల్లి వనభోజన కార్యక్రమంలో చల్మెడ...

అగ్ని ధారా న్యూస్, మేడిపల్లి మండలం, సెప్టెంబర్ 24: కార్యకర్తలు పార్టీకి బలం, బలగమని వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం మేడిపల్లి మండలంలో వనభోజన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కార్యకర్తల పాత్ర ఎంతో విలువైనదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ బలాన్ని, బలగాన్ని చూపించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలు కట్టుబడి ఉండి ముందుకు వెళ్లాలని రాబోయే కాలంలో పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

## ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలోని పోతుగంటి బాలమణి,అనారోగ్యం తో భాద పడుతూ మరణించడం జరిగింది.స్థానికనాయకుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మెన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండ పల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగిల్ విండో డైరెక్టర్స్ కటికల శేఖర్ యాదవ్ , %డ% యాదయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ ఈశ్వర్,దశరథ,వెంకటయ్య,యాదయ్య,రవి కుమార్, కృష్ణ,మల్లేష్,శివ,శ్రీను, రామచంద్రయ్య, ,వెంకటేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి సిమెంట్ బస్తాలు అందజేత

## ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కనుక యాదమ్మ భర్తపేరు నరసింహ తన ఇంటి నిర్మాణం ఆర్థిక పరిస్థితుల వలన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బి ఆర్ఎస్ నాయకులను సంప్రదించగా వారుమాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ను సంప్రదించగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా సిమెంట్ బస్తాలు ఇప్పించడం జరిగింది. వారు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఋణ పడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, మండల సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ సింగల్ విండో డైరెక్టర్ యాద యాదయ్యవార్డ్ మెంబర్ మాజీ నూకం కోటేశ్వర్, విటల్ వెంకటేష్ నరసింహ రవికుమార్, నరసింహ, రాజు పాల్గొన్నారు

# ఈనెల 28న జాబ్ మేళా

## .... జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్ -24:**జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని స్టాఫింగ్ టైటాన్స్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న శనివారం రోజున ప్రభుత్వ ఐటిఐ కేంద్రం, పెద్దపల్లి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫింగ్ టైటాన్స్ కంపెనీ హైదరాబాద్ లో 50 టెక్నీషియన్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఏదైనా ఐటిఐ కోర్సు చదివిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 33 ఏళ్ల లోపు ఉండాలని తెలిపారు.ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 17 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 28న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో ఐటిఐ కేంద్రానికి వచ్చి తమ పేరు నమెదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధికై అవసరమైన సహాయ సహకారాలు అందిస్తా





## వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా లోని పెబ్బేరు మార్కెట్ యార్డుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని మండల అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పెబ్బేరు మార్కెట్ యార్డు కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి తన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే సిలిండర్, రూ. 18000 కోట్లతో వ్యవసాయ రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పంట పండించే రైతులందరికీ రైతు భరోసా ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెబ్బేరు సంత ఆసియా లోనే అతిపెద్దది అని, దీనికి ఉన్న 30.20 ఎకరాల స్థలాన్ని ఎవరూ కబ్జా చేయకుండా ఫెన్సింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు.అంతకు ముందు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గా గౌని ప్రమోధిని గౌని పాండేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా ఎరపగ ఆంజనేయులు ఎరపగ ఎర్ర యెల్లయ్య, బత్తుల కవిత బత్తుల కోటేశ్వర్ రెడ్డి,ఎరసాని రామన్ గౌడ్ ఎరాసాని నారాయణ,సయ్యద్ షాహీన్ బేగం సయ్యద్ హుస్సేన్ పీర్,పెద్దింటి రామకోటి పెద్దింటి సంజన్న కృష్ణయ్య బుచ్చన్న, ఈ. నరసింహా నాయుడు తండ్రి శాంతన్న,మధుగాని శంకర్ మధుగాని సవరయ్య,కాట్రావత్ వెంకటేష్ నాయక్ కాట్రావత్ రామచంద్రయ్య,మోతే రాముడు మోతే బాలస్వామి, ఆర్. చంద్రకళ ప్రహ్లాద్,ఏటుకూరి బుచ్చయ్య ఏటుకూరి శేషయ్య శెట్టి,చైర్మన్ పీఏసీఎస్, శ్రీరంగాపురం జగన్నాథ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు.మార్కెట్ శాఖ అధికారి స్వరన్ సింగ్, వనపర్తి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, పాలక వర్గ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల వాటా

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** సింగరేణి లో గత ఇరవై నాలుగు సంవత్సరాల నుండి పర్మినెంట్ కార్మికుల కు లాభాల్లో వాటా ఇచ్చిన విధంగానే కాంట్రాక్టు కార్మికుల కు కూడా ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న పోరాటం తో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సింగరేణి యాజమాన్యం తో మాట్లాడి ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వం తో కాంట్రాక్టు కార్మికుల కు బోనస్ గా ఐదు వేల రూపాయలు ఇప్పించేందుకు ప్రకటన చేయించడం జరిగిందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే టూఏ ఇంక్లయిన్ వే బ్రిడ్జి వద్ద ఆయన కాంట్రాక్టు కార్మికుల ను కలిసి అనంతరం మాట్లాడుతూ సింగరేణి లో దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు గత కొన్ని దశాబ్దాలుగా వివిధ విభాగాల్లో పని చేస్తూ లాభాల్లో వారి శ్రమ ఎనలేనిదిని, పర్మనెంట్ కార్మికులకు ఇచ్చిన విధంగా లాభాల్లో వాటా కాంట్రాక్టు కార్మికుల కు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనేక పోరాటాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా ఇవ్వాలని ఎన్నో పోరాటాలు, ఆందోళన చేసినా ఇవ్వలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అధికారం లోకి తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు తో కొత్తగూడెం ఎమ్మెల్యే గా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ను గెలిపించడం జరిగిందని, సింగరేణి లో జరిగిన ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలవడం జరిగిందని ఆయన అన్నారు. ఏఐటియుసి కి గౌరవ అధ్యక్షులు గా ఉన్న సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలని, 22 జీ.ఓ ను అమలు చేయాలని, హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు యాజమాన్యం పై ఒత్తిడి చేయడం తో పాటు వారికి లాభాల్లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందని, ఈ నెల 18,19,20 తేదీల్లో యాజమాన్యం తో మాట్లాడి కంపెనీ కి వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉందని, వారికి వాటా చెల్లించాలని డిమాండ్ చేయగా యాజమాన్యం ఐదు వేల



రూపాయలు బోనస్ గా ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, ఇది ఏఐటియుసి కృషి, కాంట్రాక్టు కార్మికుల విజయమని, కొత్త హక్కును ఏఐటియుసి కాంట్రాక్టు కార్మికుల కు సాధించి పెట్టిందని ఇది చరిత్ర లో నిలిచిపోతుందని, కాంట్రాక్టు కార్మికులు చాలా సంతోషంగా ఉన్నారని, ఏఐటియుసి కి అభినందనలు తెలుపుతున్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా ఉండి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అనుబంధం గా ఉన్న కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తో పోరాటాల్లో కలిసి రావాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు రాజు, రమ, రజిత తదితరులు పాల్గొన్నారు.


# పడకల్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

## ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 207మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో,బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, గ్రామ మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, పి ఈ టి కుమ్మరి మల్లేష్, వెంకటేష్, గణేష్, లింగయ్య, స్వామి గౌడ్, నరసింహ, జంగయ్య, విజయ్ కుమార్, జంగయ్య, లక్ష్మయ్య, యాదయ్య, బాల కిష్టయ్య, అంజయ్య, రవి, దేవేందర్, మహేష్, రాజు, సాయి నాయక్, అశోక్ గౌడ్, బుచ్చిబాబు, వినోద్ కుమార్, శ్రీశైలం, అఖిల్, ఆశ వర్కర్లు పత్రికా మిత్రులు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...!!

# కమాన్ పూర్ మండలకేంద్రంలో కలెక్టర్ పర్యటన



**అగ్నిధార న్యూస్ కమాన్పూర్ :**కమాన్ పూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించరు కమాన్ పూర్ ఎంపీడీవో కార్యాలయంలో రికార్డ్ లను పరిశీలించారు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డి. ఎల్. పీ. వో సతీష్ కుమార్, ఎంపిడీవో లలిత, ఎంపివో భాస్కర్ పాల్గొన్నారు.

# ఘనంగా జోనల్ స్థాయి ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్, కబడ్డీ అండర్ 14 అండ్ 17 బాల బాలికల క్రీడా పోటీలు మంగళవారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా డి వై ఎస్ ఓ సురేష్ పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు.అనంతర ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక దారుఢ్యానికి దోహదపడతాయని క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని ఓడినంత మాత్రాన కృంగి పోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని అన్నారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల పాల్గొన్న విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులకు,సాయి కిరణ్ సివిల్ కాంట్రాక్టర్ బహుమతులు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ఎంఈఓ సురేందర్, ఓదెల మండల ఎంఈఓ రాజయ్య, ఎంపీడీవో దివ్య దర్శనం రావు, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాస్వామి,జోన్ కన్వీనర్లు, జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్,ఆసియా, సంధ్య, కుమార్ కిషోర్, ప్రసాద్, సరోజ, విష్ణు, హరికృష్ణ, రాజేందర్ రెడ్డి, సదానందం, వెంకటేష్, శ్రీనివాస్, సంపత్,సత్యం, శివ, ప్రవీణ్, సతీష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**అగ్నిధారన్యూస్, సుల్తానాబాద్, సెప్టెంబర్ 24 :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్, అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 21,వ తేదీ ఆదివారం జరిగిన కరీంనగర్ జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కేటింగ్ పోటీలలో ఏం సంప్రీత్ గోల్డ్ మెడల్ సాధించగా, వి శివప్రసాద్ సిల్వర్ మెడల్ సాధించాడు,సోమవారం హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కుం ఫు స్పరింగ్, కట,విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కేటింగ్,మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోవాలి.

## ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ వైవి రావు.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల ఏ.ఎల్పి లో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరి గంగాధర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ గేట్ మీటింగ్ లో డిప్యూటీ సెక్రటరీ వైవి రావు,సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్ మరియు వైస్ ప్రెసిడెంట్ కందికట్ల సమ్మయ్య కార్మిక సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ లాభాల వాటా పంచిన విషయంలో కొన్ని కార్మిక సంఘాలు అసత్య, అవాస్తవ కల్పితాలను సృష్టిస్తూ ఏదో ఒకటి మాట్లాడి కార్మికుల్లో గందరగోళం సృష్టించి ఉనికి చాటుకోవాలనే ప్రయత్నంలో ఏఐటీయూసీ ని బదనాం చేయాలని లేనిపోని విషయాలను కార్మికులకు చెప్పడం జరుగుతుంది.ఆ విషయాలపై వైవి రావు గారు మాట్లాడుతూ లాభాల వాటా మొట్ట మొదటి సారిగా సింగరేణిలో పుట్టించిన ఘనత ఏఐటీయూసీ ది అని అది కేఎల్ మహేంద్ర గారి కృషితో వచ్చిందని అదేవిధంగా ఇప్పటివరకు దానిని ఏ ప్రభుత్వము ఉన్న ఏ యూనియన్ ఉన్న వాళ్లు ఒకటి రెండు శాతం పెంచుకుంటూ ఈరోజు 33 శాతం వరకు కార్మికులకు ఇవ్వడం జరుగుతుంది.గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క సారి కూడా కార్మిక నాయకునితో మాట్లాడి లాభాల వాటా ప్రకటించక పోవడంతో ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం యూనియన్లతో మాట్లాడి ప్రకటించడం వలన జీర్ణించుకోలేని సంఘాలు కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నాయి.లాభాల వాటా స్థూల లాభాల నుండి కాకుండా నికర లాభాల నుండి



మాత్రమే ప్రకటిస్తారు.ఈసారి గత ప్రభుత్వం లాగా కాకుండా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో స్థూల లాభం ప్రకటిస్తూ కంపెనీ కార్మికుల వెల్ఫేర్ కోసం, ఇన్వెస్ట్మెంట్ కోసం, ప్రతి సంవత్సరం లాగానే కొంత పక్కన పెట్టి నికర లాభాలను ప్రకటించడం వలన.ఏఐటీయూసీని బదనాం చేయడానికి 4701 కోట్ల లాభాలు వస్తే 2412 కోట్లు ఏ విధంగా ప్రకటించి 796 కోట్ల రూపాయల్ని కార్మికులకు లాభాలు పంచుతారు అని దుష్ప్రచారం చేస్తున్నారు.మరి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గత సంవత్సరం 4000 వేల కోట్ల లాభాలు చెప్పి 2222 కోట్ల రూపాయలను 32 శాతంగా ఎందుకు పంచారు అప్పుడు ఇంకా రెండు వేల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయినట్టు.మరి అప్పుడు 68 మిలియన్ టన్నులు తీస్తే 4000 కోట్లు వచ్చినాయి ఇప్పుడు 70.2 మిలియన్ టన్నులు తీస్తే 3 మిలియన్ టన్నులకు ఎంత తేడా ఉంది రెండు కోట్ల రూపాయలు అధికంగా ఎలా వస్తాయి. ఒక్కసారి ఆలోచించాలని కార్మిక సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కుమారస్వామి మరియు రమేష్ సేఫ్టీ కమిటీ సభ్యులు మైన్స్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే నెల 9న సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు

**ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలు**

**కాంట్రాక్టు కార్మికుల కు బోనస్ చెల్లింపు పై తక్షణమే విధివిధానాలు ఖరారు**

**అధికారులను ఆదేశించిన సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్**

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను వచ్చే నెల 9వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా నుంచి వీసీ ద్వారా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ డైరెక్టర్లు,అన్ని ఏరియాల జీఎంలు,కార్పోరేట్ జీఎంలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు , మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు.సింగరేణి చరిత్రలో ఇది అత్యధికం కావడం విశేషం.సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు.గత ఆర్థిక సంవత్సరంలో తాము పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు.సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా తొంభై వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది. తొలిసారిగా కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా సింగరేణి లో పని చేస్తున్న




దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు.ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పని చేసిన వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలులాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు.దీని కోసం సంస్థ 95 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు.సెప్టెంబరు నెల జీతాలతో పాటే ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.లాభాల వాటా బోనస్ పండుగ అడ్వాన్స్ చెల్లింపుకు రంగం సిద్ధం చేశారు.లాభాల వాటా బోనస్ మరియు పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు 900 కోట్ల రూపాయలను సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యంలో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు,ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

# విధులను పకడ్బందీగా నిర్వహించాలి





**సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్ -24:** పంచాయతీ పరిధిలో ఉన్న విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికలు, సీజనల్ వ్యాధులు, ఎల్.ఆర్.ఎస్, స్వచ్ఛదనం - పచ్చదనం తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.సీజనల్ వ్యాధుల నమోదవుతున్న ప్రాంతాలు, వాటి నియంత్రణకు తీసుకున్న చర్యలు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటర్ జాబితా రూపకల్పన, ఎల్.ఆర్.ఎస్ వెరిఫికేషన్ , స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ అమలు అంశాలను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా తుది ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు ఒకే వార్డు పరిధిలోకి వచ్చేలా చూడాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పనలో వస్తున్న ఇబ్బందులు, సమస్యలను మండలాల వారిగా తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, ధృవీకరణ అర్హుల ఎంపిక, రుసుము చెల్లింపు మొదలగు వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్న కలెక్టర్ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణను ఎంపిఓ లు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీలలో పన్నుల వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ విధులకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు షెడ్యూల్, వారి పని తీరు వేదిక వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ సూచించారు.సీజనల్ వ్యాధులకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా నమోదు అవుతున్న వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాలు వివరాలను జిల్లా వైద్యంలో శాఖ అధికారి ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల పాటు డెంగ్యూ కేసులు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫీవర్ సర్వే వివరాలు పంచాయతీ కార్యదర్శులకు, స్థానిక సంస్థల అధికారులకు తెలియజేయాలని, అధికంగా జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ఫాగ్గింగ్, పరిసరాలను శుభ్రం చేయడం, నిల్వ నీరు లేకుండా చేయడం వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో ఫాగ్గింగ్ సంపూర్ణంగా నిర్వహించాలని అన్నారు. ఫీవర్ కేసులు ఎక్కువ అయ్యే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఫీవర్ కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.స్వచ్ఛదనం పచ్చదనం కింద గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, మొక్కల సంరక్షణ మొదలగు పనులు నిరంతరాయంగా కొనసాగాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,అమృత్ పథకంలో జరిగిన టెండర్లలో అక్రమాలు జరిగాయని, సీఎం రేవంత్ రెడ్డి స్వంత బావమరిది సూదిని సృజన్ రెడ్డి కి వెయ్యి కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారని మాజీ కేటీఆర్ అడ్డగోలు, అబద్ధాలు ఆడుతూ నిరాదర ఆరోపణలు చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆన్లైన్ టెండర్లు వేసిన అమృత్ పథకం లో ఆయన తన కంపెనీని జాయింట్ వెంచర్ లో కాంట్రాక్టు పొందారు. అక్రమాలకు అక్కడ తావు లేదు. కేంద్ర బీజేపీ ప్రభుత్వంలో ఉన్న టెండర్లలో ముఖ్యమంత్రి కి ఏమి సంబంధం ఉందన్న ఆలోచన కూడా లేకుండా కేటీఆర్ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ కు బద్ధశత్రువైన బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి బంధువులకు సహకరిస్తుందని కేటీఆర్ అనడం పూర్తిగా నిరాదర ఆరోపణ ప్రజలను తప్పుదోవ పట్టించాడమే అవుతుందిప్రజల్లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తూ పూట గడుపుతున్నారు.బీజేపీ పార్టీ తో పదేళ్లు అంటకాగిన బిఆర్ఎస్, బీజేపీ చేసిన అన్ని ప్రజా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ కు బీజేపీ మద్దతు ఇస్తుందని అనడం సిగ్గుమాలిన రాజకీయం.గత ప్రభుత్వం ఇవే టెండర్లలో 4 శాతం ఎక్సస్ వేసి టెండర్లు ఒప్పందం చేస్తే అక్కడ కేటీఆర్ బినామీలు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నాయని అప్పటి కాంట్రాక్టర్లు కుమ్మక్కు అయ్యారని ఆ టెండర్లు రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలిచి 2 శాతం లెస్ కు టెండర్లు ఒప్పందం చేశారు. మరి అక్రమాలు ఎలా జరిగాయో కేటీఆర్ కు తెలియాలి.అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని కేటీఆర్ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి లేఖ రాసనని చెప్తున్నారు కదా మరి ఎందుకు తొందర వాళ్ళు విచారణ చేస్తారు కదా..రేవంత్ రెడ్డి పది నెలల కాలంలో బిఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే ప్రజల నుంచి వస్తున్న అద్భుతమైన మద్దతు చూసి భరించలేక బిఆర్ఎస్ ఇలాంటి చిల్లర ఆరోపణలు చేస్తున్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతున్న తరుణంలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్న. లేకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేస్తామని అన్నారు.

# సింగరేణి డైరెక్టర్(పా) అధికారిగా ఐ.ఏ.ఎస్ ను నియమించాలి.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగరేణి డైరెక్టర్(పా)అధికారి గా ఐఏఎస్ ను నియమించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తాము.రామగిరి మండలం బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి కంపెనీలో ఐఏఎస్ ఆఫీసర్ ను డైరెక్టర్(పా)ను నియమించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం మరియు బిజెపి పార్టీ గతంలో సింగరేణి వ్యాప్తంగా కైరిగూడా నుంచి సత్తుపల్లి వరకు కోల్ క్యాడర్ ఏర్పాటు చేస్తే ఇంకా నాలుగు లక్షల మందికి జీవన ఉపాధి దొరుకుతుందని బిజెపి పార్టీ అధ్యయనం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద ప్రభుత్వ కంపెనీ సింగరేణి కంపెనీ 40,000 మంది కార్మికులు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఆరు జిల్లాలకు సంబంధం ఉన్న సింగరేణి కంపెనీలో గతంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ కంపెనీ వాళ్ళ సొంత కంపెనీ లాగా ఉపయోగించు కుంటున్నారని కార్మికుల సంక్షేమాన్ని ప్రభావిత గ్రామాల అభివృద్ధి భూ నిర్వహిస్తుల సమస్యలు పట్టించుకోవడం లేదు. రాజకీయ జోక్యం ఎక్కువవుతుంది.రాను రాను సింగరేణి కంపెనీ ఏమైతుందో అని కార్మికులు ఆందోళన చెందుతున్నారు.మరియు సింగరేణిలో అధికారులు ఉద్యోగాలు చేయాలంటే భయపడుతున్నారని జి.ఎం లు డైరెక్టర్లు తమ బాధ్యత సక్రమంగా నిర్వహించి బొగ్గు ఉత్పత్తి చేయాలని కంపెనీ లాభాల బాటలో నడిపియాలని ఆలోచన చేస్తుంటే రాజకీయ నాయకులు వారి స్వార్ధ కోసము అధికారులను మరియు డైరెక్టర్లను జి.ఎం లను బెదిరిస్తూ వారి పనులు చేసుకుంటున్నారు. గతంలో సింగరేణి నష్టం లో ఉంటే బిజెపి ప్రభుత్వం ఆదుకొని సింగరేణి అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉండే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజకీయ నాయకుల జోక్యం సింగరేణి వ్యాప్తంగా వ్యాపించింది. రాజకీయ నాయకుల వల్ల భవిష్యత్తులో సింగరేణికి నష్టం వచ్చే లాగా ఉందని సింగరేణి కి సంబంధించిన సమస్యలు మరియు అధికారుల సమస్యలు కార్మికుల సమస్యలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు భూ నిర్వాసిత సమస్యలు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.ఈకార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జల్లారం లో పోషన్ మహాన్ క్యాంప్.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం జల్లారం(సింగిరెడ్డి పల్లి) గ్రామంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోషన్ మహాన్ క్యాంప్ జరిగింది. అంగన్ వాడీ సెంటర-1,2 లలో పిల్లలకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పిల్లల ఎత్తు,బరువు,కొలతలు తీసారు. అందరూ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించారు. సామ్ మామ్ పిల్లలను గుర్తించడం జరిగింది. బాలామృతం గురించి వివరించి,అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపరవైజర్ కొప్పుల అనిత, డా.సల్మా బేగం,హెల్త్ అస్సిటెంట్ ఏ.శోభరాణి,అంగన్ వాడి టీచర్ జె.వరలక్ష్మి, సిహెచ్.సులోచన,ఆశా వర్కర్ కె.సునీత,వీబీ స్వర్ణ లత పాల్గొన్నారు.

## పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**అగ్నిధారన్యూస్, పెద్దపల్లి:** ఇటీవల నూతనంగా నియామకమైన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప , వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి డైరెక్టర్లు మంగళవారం రోజున ఉదయం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. మీ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి తమపై నమ్మకంతో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంలోకి నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు నూతన చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి, పాలకవర్గానికి తమ నియామక పత్రాలను అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రైతు సంక్షేమానికి కృషి చేయాలని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ఆల్ల సుమన్ రెడ్డి (పోత్కపల్లి ప్యాక్స్ చైర్మన్), కొమ్ము కరుణాకర్, సోమ చంద్రయ్య, మడగోని శ్రీనివాస్, కొలిపాక కనకయ్య, వేగోలపు పెద్ద రాజేశం, పిట్టల కొమురయ్య, ఎం.డి గౌస్ మియ, గోపతి సదానందం, కొల్లూరి రామచంద్రం, తిప్పరపు ప్రభాకర్, సరోత్తం రెడ్డి, ఎడ్ల మహేందర్, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేను కూడా క్రీడ జీవితం నుండి ఈ రోజు ప్రజాప్రతినిధిగా ఈ స్థాయిలో ఉన్న

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రభుత్వ క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబటి ఉంది

**జగిత్యాల :** ప్రభుత్వ క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబటి ఉందని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడల పోటీలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని,నేను కూడా క్రీడ జీవితం నుండి ఈ రోజు ప్రజాప్రతినిధిగా ఈ స్థాయిలో ఉండటం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని,క్రీడారంగంలో కూడా రాష్ట్రం స్థాయిలో జిల్లాను ముందుంచే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని, క్రీడాకారులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని,క్రీడాకారులకు సంబంధించి ఎటువంటి అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని,ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని,ప్రభుత్వ క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబటి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## చేపల లోడు వ్యాన్ బోల్తా.. ఒకరికి గాయాలు

**డొర్నకల్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో అదుపు తప్పి చేపల లోడ్‌తో వెళ్తున్న వ్యాన్ బోల్తా పడింది. పాదచారుడికి వ్యాన్ డీకొట్టడం తో తీవ్రమైన గాయాలయ్యాయి. ఖమ్మం నుంచి వరంగల్ వైపు చేపల లోడు తో వ్యాన్ వెళ్తుంది. రోడ్డు పై ఉన్న గుంతల వల్ల వ్యాన్ అదుపు తప్పి పల్టీ కొట్టిందని స్థానికులు పేర్కొంటున్నారు. వ్యాన్ లో ఉన్న చేపలు చెల్లా చెదురుగా పడటం తో చేపల కోసం జనం ఎగబడ్డారు. గాయపడిన వారిని పట్టించుకోకుండా చేపలకోసం ఎగబడ్డారు. ఘటన స్థలానికి పోలీస్ లు చేరుకొని జనాలను చెదరగొట్టి ట్రాఫిక్ ను అదుపులోకి తెచ్చారు

## మునిసిపల్ మీటింగ్‌లో బీఆర్ఎస్ నిరసన

**వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు బీ ఆర్ ఎస్ కార్పొరేటర్లు నిరసనకు దిగారు. మేయర్ గుండు సుధారాణి వైఖరికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శించారు. మంగళవారం కౌన్సిల్ మీటింగ్ సందర్భంగా బీఆర్ఎస్ నిరసన పర్వం కొనసాగింది. కార్పొరేటర్లకు నిధులు కేటాయించడంలో పక్షపాతం వహిస్తున్నారని ఆందోళనకు దిగారు. అన్ని డివిజన్లకు సమాన న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. పోలీసులు నచ్చచెప్పడంతో కార్పొరేటర్లు కౌన్సిల్ హాల్ లోకి వెళ్లారు. కౌన్సిల్ హాల్ మీటింగ్ లోను బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన కొనసాగించారు. కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్ల పై మేయర్ అసహనం వ్యక్తం చేసారు.

## తహశీల్దార్ కార్యాలయన్ని తనిఖీ చేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ :** నల్లగొండ తహశీల్దార్ కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి తాహసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. నల్లగొండ తహసీల్దార్ ను.. కార్యాలయ 25 లక్షల రూపాయలు ఎమ్మెల్యే నిధులతో ఆధునికీకరణకు మంత్రి ఆదేశించారు. మీటింగ్ హాల్ ,విజిటర్స్ రూమ్,టాయిలెట్లు అన్నింటినీ పూర్తిగా ఆదునీకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి ఆదేశాలు జారీ చేశారు

## 24గంటల్లో 41కాన్పులు చేసి పాలమూరు ప్రభుత్వ వైద్యుల రికార్డు

**మహబూబ్‌నగర్ :** ప్రభుత్వ ఆసుప్రతిలో ప్రసవాల సంఖ్య సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. 24గంటల్లో 41కాన్పులు చేసి పాలమూరు ప్రభుత్వ వైద్యులు రికార్డు సృష్టించారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ అస్పత్రిలో ఒక్కరోజులో పెద్ద మొత్తంలో డెలివరీలు నిర్వహించారు వైద్యులు. సెప్టెంబర్ 19వ తేదీన ఒక్కరోజే 41 కాన్పులు చేసి మతాశిశు విభాగ వైద్యులు రికార్డు సృష్టించారు. ఈ కాన్పుల్లో 42మంది శిశువులు జిల్లా అస్పత్రిలో ఒక్కరోజే జన్మించారు. ఒక మహిళ కవలలకు జన్మనివ్వడం విశేషం. మొత్తం కాన్పుల్లో 16మంది మగ, 26మంది ఆడ శిశువులు ఉన్నారు. మొత్తం 10మంది వైద్యులు నిర్వహించిన 41 కాన్పుల్లో 10 నార్మల్ కాగా, 31 సీజేరియన్ డెలివరీలు అయ్యాయి. గతంలో ఇదే ఆసుపత్రిలో ఒకే రోజు 43 కాన్పులు చేసి ఔరా అనిపించారు.సాధారణంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అస్పత్రిలో మతాశిశు విభాగానికి మహిళలు పెద్ద ఎత్తున ప్రసవానికి వస్తున్నారు. ప్రతిరోజు సుమారు 600 నుంచి 800మంది వరకు గర్భిణిలు ఓపీ కోసం వస్తుంటారు. ప్రైవేటు అస్పత్రులకు ధీటుగా ఈ విభాగం ప్రతిరోజూ కిటకిటలాడుతోంది. అలాగే ప్రతిరోజూ దాదాపు 30నుంచి 35 వరకు కాన్పులు నిర్వహిస్తున్నారు. ఇక రానున్న రోజుల్లో ఈ డెలివరీల సంఖ్యను పెంచే

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్.**

**కాళేశ్వరం-మంథని- రామగిరి సర్క్యూట్ అభివృద్ధి చర్యలు.**

**గౌతమేశ్వర ఆలయం వద్ద 2027 పుష్కరాల నిర్వహణకు చర్యలు.**

**సాంస్కృతిక కళా భారతి నిర్మాణానికి స్థలం గుర్తింపు.**

**దేవాలయాలు, పర్యాటక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి//మంథని, సెప్టెంబర్ -24:** మంథని ప్రాంతంలోనే దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మంథని లోని మహా లక్ష్మి దేవాలయంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్** మాట్లాడుతూ, కాళేశ్వరం దేవాలయం, మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామని అన్నారు. కాళేశ్వరం -మంథని- రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాళేశ్వరం దేవాలయం లోపల, పరిసరాలో అభివృద్ధి పనులు చేపట్టే భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామని అన్నారు. గోదావరి నది ఏ రకంగా శుభ్రం చేయాలి, పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన షవర్, మహిళలకు స్నానాల గదుల ఏర్పాటు మొదలగు అంశాలను చర్చించామని అన్నారు. మంథని లోని మంత్రపూట క్షేత్రంలో బౌద్ధ కాలం జన కాలం నాటి విగ్రహాలు దొరికాయని, ఇక్కడ దేవాలయాలను సందర్శించి పెద్దలు, అర్చకులు అధికారులతో చర్చించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. మంథనిలోని దేవాలయాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు , వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాల కల్పన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి రూపొందించే ప్రణాళికల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. 2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, దానికి సంబంధించి ఘాట్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కారాల సమయంలో పార్కింగ్ ఎక్కడ చేయాలో పరిశీలించాలని అన్నారు. మంథనిలో ఉన్న దేవాలయానికి ఒక గుడి నుంచి మరో గుడికి హెరిటేజ్ వాకింగ్ చేసే దిశగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళాభారతి లాంటి భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని అన్నారు


**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,:** మంథని పట్టణంలో 6 దేవాలయాలు 2 కిమి రెడియస్ లో ఉన్నాయని అన్నారు. సిలేశ్వర సిద్దేశ్వర దేవాలయం పురావస్తు శాఖ పరిధిలో ఉంటుందని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్, షవర్లు, స్నానపు గదులు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, స్కంద పురాణం క్రింద గౌతమేశ్వర ఆలయ పురాణం తెలుసుకొని దీనికి సంబంధించి లైట్ షో, వాటర్ షో ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న మహాలక్ష్మి చెరువు ఆక్రమణలు తొలగించి పునరుద్ధరిస్తామని, చెరువులో డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకశాఖ పరిధిలో రామగిరి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దార్, పురావస్తు శాఖ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి

**సిద్దిపేట :** రాజగోపాలపేట.. చిన్నకోదూర్ పోలీస్ పోలీస్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మంగళ వారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మరియు సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్ ఏరియాను, పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్ట్ 2 మ్యాప్ ను పోలీస్ స్టేషన్లో ఉండే మాల్ రూమును పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. డయల్ 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ కావాలి. ఏ సంఘటన జరిగినా తప్పకుండా ఎస్ఐ సందర్శిం చాలి. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి. విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు . రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించాలి. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి. లోక్ అదాలత్ లో సాధ్యమైనంత ఎక్కువ పరిష్కరించాలి. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలి. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అధికారులు సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలి విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి ప్రతి దరఖాస్తుదారునితో తప్పకుండా సంబంధిత ఎస్ఐ మాట్లాడాలి. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర




ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహిం చాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి విమానంలో సాంకేతిక లోపం

**రంగారెడ్డి :** శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తిరుపతి వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం లో టెక్నికల్ ప్రాబ్లం తో తిరిగి హైదరాబాద్ కు వచ్చింది. ఉదయం 6:30 కు హైదరాబాద్ నుంచి తిరుపతి విమానం బయలుదేరింది. తరువాత పైలట్ సాంకేతిక సమస్యను గుర్తించారు. దాంతో విమానాన్ని మార్గమధ్యలో తిరిగి శంషాబాద్ ఎయిర్పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేసారు. విమానంలో 60 మంది ప్రయాణికులు ఉన్నా రు, వీరంతా సురక్షితం. దాదాపు రెండు గంటల నుండి తమను పట్టించుకున్న నాధుడు లేడు అంటూ ఎయిర్పో ర్టులో ఆందోళనకు ప్రయాణికులు దిగారు. ఇందులో చిన్న పిల్లలతో సహా కొంతమంది ప్రయాణిస్తున్నారు, వీరికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు ఎప్పుడు పంపిస్తారంటూ విమాన సిబ్బందిని నిలదీస్తున్న పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వృద్ధురాలిపై దాడి బంగారం దోపిడి

**మేడ్చల్ :** శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముడు చింతలపల్లి మండలం, జగ్గంగూడ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఇంటి పక్కనే అద్దెకు ఉంటున్న భార్యభర్తలు బర్త్ డే పార్టీ అని ఇంటి యజమాని అయినా వృద్ధురాలు శివ్వ రాములమ్మ ను పిలిచి, కళ్ళు చేతులు కట్టేసి,నోట్లో గుడ్డలు కుక్కి ఆమె వంటి పై ఉన్న 10 తులాల బంగారం, 25 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. కాసేపటికి వృద్ధురాలు నోట్లోని గుడ్డలు తీసుకోని కిటికీలోనుండి అరవడంతో చుట్టుపక్కల వారు ఆ వృద్ధురాలి ఇంటికి చేరుకొని చూడగా స్వల్ప గాయలు అయ్యాయి. స్థానికులు ఆమెను ములుగులోని ఆర్ వి ఎం హిస్పిటల్ కు తరలించారు.

## బీఆర్ఎస్ వాళ్ళవి క్రిమినల్ మైండ్‌లు

**మెదక్ :** బీఆర్ఎస్ పార్టీలో ఉన్నవాళ్లు ఇవ్వాలో రేపు మన పార్టీలోకి వస్తారు. వాళ్ళని ఏమి అనవద్దు వాళ్ళు కూడా మనవాళ్లే. పార్టీలకు అతీతంగా అరికెపుడి గాంధీ నాకు ఇష్టమని కాంగ్రెస్ నేత మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం అయన మెదక్ లో మీడియాతో మాట్లాడారు. 10 కోట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను కోనుగోలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది. కానీ గాంధీ ఒక్క రూపాయి తీసుకోకుండా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు చేస్తున్నారు. కేటీఆర్ రేపటి నుంచి నీకు ఉంటుంది ఇక కాసుకో బిడ్డా. కొండగట్టు లో బస్సు ప్రమాదం, మాసాయిపేట ఘోర రైలు ప్రమాదం జరిగినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారు. ప్రభుత్వం పోగానే తెలంగాణ, ఆంధ్ర అంటూ చిచ్చు పెడుతున్నారు. సెక్రటేరియట్ ను కూల్చి బీఆర్ఎస్ వాళ్ళు నిధులు ఎత్తుకెళ్లారు అన్న ప్రచారం ఉంది. ఈ రోజు మీరు కట్టిన సెక్రటేరియట్ లో అన్ని లీకులు అవుతున్నాయి. బీఆర్ఎస్ వాళ్ళవి క్రిమినల్ మైండ్ లు... విద్యుత్ అధికారులు కొందరు బీఆర్ఎస్ వాళ్ళకి సహకరిస్తున్నారు. బీఆర్ఎస్ మీటింగ్ లకి వాళ్లే కావాలని కరెంట్ కట్ చేస్తున్నారని అన్నారు.

## పెసల కొనుగోళ్లు పరిశీలించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవా ఆకస్మిక తనిఖీలు చేసారు. పెసల కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోళ్లు పరిశీలించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మార్కెట్ అధికా రు లు అప్రమత్తం గా ఉండాలి. ఖమ్మం మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా అప్ గ్రేడ్ చేస్తాం. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలు గిట్టుబాటు కు అమ్ముకోవడం లో మా ర్కెట్‌లో సౌకర్యాలు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com